

వర్గల్ నవోదయ నుంచి రీజినల్ స్థాయిలో జరిగే గేమ్స్‌కు ఎంపికైన బాలికలు

20 లో

సత్తాచాటిన వర్గల్ నవోదయ విద్యార్థులు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



సంగారెడ్డి
20
బుధవారం 23 ఆగస్టు 2017



న్యాల్‌కల్ పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్ (ఫైల్)

60 రోజులు

చదవడం, రాయడం, గణించడం విద్యార్థులకు రావడం లేదని కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్ గమనించారు. ఈ పరిస్థితిపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. అందుకు 3 ఆర్స్ (రీడింగ్, రైటింగ్, రీజనింగ్) అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కనీసం చదవడం, రాయడంతోపాటు గణించే సామర్థ్యం పెంపునకు ప్రణాళికలు రూపొందించారు. ఆమేరకు జిల్లా అంతటా అమలుచేశారు. ఇదిలా ఉంటే ఈ ప్రణాళికపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. 60 రోజుల నిర్దిష్ట కార్యాచరణను రూపొందించింది. దాన్ని ఆగస్టు 1న ప్రారంభించింది. దీంతో విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, మరింత మెరుగు పరిచేందుకు ఈ కార్యాచరణ ఉపయోగపడనున్నది.



త్రీఆర్స్ సాధనకు ప్రణాళిక


- విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు మరో కార్యాచరణ
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు
- ఆగస్టు 1 నుంచే ప్రారంభం
- రీడింగ్, రైటింగ్, రీజనింగ్ పెంపునకు మొదలైన కసరత్తు

5

పరిహారం కోసం తిరిగి తిరిగి

బలవన్మరణం

పరిహారం కోసం ఎందరో అధికారులను కలిసి వినతులను అందించాడు. ఎన్నో కార్యాలయాల చుట్టూ తిరిగాడు.. అందరూ సమస్యను పరిష్కరిస్తామనే హామీని ఇచ్చారు. మూడేళ్లు గడుస్తున్నా.. ఉలుకూలేదు.. పలుకూలేదు.. తిరిగి తిరిగి వేసారాడు.. తన భూమి తనకు దక్కలేదని, కనీసం పరిహారం రాలేదని మానసిక క్షోభకు గురయ్యాడు. సోమవారం కలెక్టరేట్ సాక్షిగా పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మంగళవారం విగతజీవుడయ్యారు. సంగారెడ్డి మండలం పసల్‌వాది గ్రామానికి చెందిన వెంకట చలపతి రావు కన్నీటి కథ ఇది.



చలపతిరావు ఇంటి పక్కనే శిలాఫలకం



చలపతిరావు (ఫైల్)

- కలెక్టరేట్ సాక్షిగా రైతు ఆత్మహత్యాయత్నం
- ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి
- చలపతిరావు భూమిని స్వాధీనం చేసుకున్న అధికారులు
- పరిహారం ఇవ్వకుండా నిర్లక్ష్యం .. మానసిక క్షోభతోనే ఆత్మహత్య


5

పాల సేకరణ చతికిల

- రోజుకు 14వేల లీటర్ల సేకరణ లక్ష్యం
- 11వేల లీటర్లతోనే సరి
- గతేడాది కంటే 1800 లీటర్ల తగ్గుదల
- పాడి రైతుల నిరాసక్తతే కారణం
- రూ.4 ప్రోత్సాహకాన్ని ఇవ్వకపోవడమే కారణం
- ఖాతాలు సరిగా లేనందుకే ఇవ్వలేదు
- వివరాలు సరి చేసి జమ చేస్తాం
- పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ అధికారులు

20

జహీరాబాద్‌లోని పాలశీతలీకరణ కేంద్రం



ఇంటర్వ్యూ



వాణిజ్య బ్యాంకులకు దీటుగా
సహకార బ్యాంకులు

● డీసీసీబీ సీఈవో మంచి శ్రీనివాస్

జగదేవ్‌పూర్: వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకులు సేవలను అందిస్తున్నాయని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో మంచి శ్రీనివాస్ తెలిపారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

సహకార బ్యాంకుల పనితీరు ఎలా ఉంది ?

వాణిజ్య బ్యాంకులకు ఏమాత్రం తీసిపోకుండా సహకార బ్యాంకలుఉ దీటుగా పనిచేస్తున్నాయి. వాటికన్నా మా బ్యాంకుల్లో అదనపు సౌకర్యాలు కల్పిస్తున్నాం.

కొత్తగా ఎన్ని శాఖలు ప్రారంభించారు ?

ఉమ్మడి జిల్లాలో కొత్తగా 15బ్యాంకులు మంజూరయ్యాయి. ఇప్పటికే పది శాఖలను ప్రారంభించాం. ఈ నెలాఖరులోగా అన్ని శాఖలను ప్రారంభిస్తాం.

పాడి పరిశ్రమకు రుణాలిస్తున్నారా?

నాబార్డు సహకారంతో పాడి పరిశ్రమకు రుణాలిస్తున్నాం. రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి రుణాలిస్తున్నాం. సిద్దిపేట జిల్లాలోని 3500 గ్రూపులకు రుణాలిచ్చాం.

సహకార బ్యాంకుల్లో లాకర్ సౌకర్యం ఉందా?

నూతనంగా ఏర్పాటు చేస్తున్న సహకార బ్యాంకుల్లో డిజిటల్ లాకర్ల సౌకర్యం కల్పిస్తున్నాం. ఉమ్మడి జిల్లాలో ఏ బ్యాంకుల్లో లేని విధంగా డిజిటల్ లాకర్‌లు ఏర్పాటు చేశాం.

ఖాతాదారులకు గృహ రుణాలను ఇస్తున్నారా ?

గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు గృహ రుణాలు కూడా ఇస్తున్నాం. అలాగే విదేశాల్లో చదువుకునే వారికి కూడా ఎడ్యుకేషన్ లోన్స్ ఇస్తున్నాం.

చిరు వ్యాపారులకు ఎలాంటి రుణాలందిస్తున్నారు ?

సహకార బ్యాంకుల ద్వారా చిరు వ్యాపారులకు రుణాలివ్వడానికిగానూ స్వయం కృషి పథకం ప్రవేశపెట్టాం. ఈ పథకం ద్వారా చిరు వ్యాపారులకు రూ. 50 వేల నుంచి రూ. 2లక్షల వరకు రుణాలు ఇస్తున్నాం.

సేద్యం

ఓ యువకుడు ప్రైవేటు కొలువు చేస్తూనే, ఆధునిక పద్ధతులతో పంటలను సాగుచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. గ్రామంలో అందరికంటే భిన్నంగా పందిరిసాగు విధానం ద్వారా కూరగాయలను పండిస్తూ అధిక దిగుబడులను సాధిస్తున్నాడు. అలాగే వరి, మొక్క జొన్నవంటి పంటలనూ సాగు చేస్తున్నాడు. అన్ని పంటల్లోనూ అధిక దిగుబడులను సాధిస్తున్నాడు.



బీర కాయలను తెంపుతున్న రైతు నర్సింలు

పందిరి సాగుతో..
లాభాల బాటలో!

● కూరగాయల సాగు ద్వారా అధిక ఆదాయం పొందుతున్న యువకుడు
● ప్రైవేటు కొలువు చేస్తూనే పంటల సాగులో రాణింపు

తూప్రాన్‌రూరల్ : అంబటి నర్సింలుది తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామం. ఈయన ఐడీఏ బొల్లారం ప్రాంతంలోని ప్లయివుడ్ ఫర్నీచర్ కంపెనీలో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. రోజూ ఇంటి వద్ద నుంచే రాకపోకలు చేస్తాడు. ఉదయాన్నే పొలం దగ్గరకు వెళ్లి అక్కడంతా కలియతిరిగి సాగవుతున్న పంటలను చూసుకొని కంపెనీకి వెళ్తారు. సాయంత్రం రాగానే నేరుగా పొలం దగ్గరకు వెళ్లి అటునుంచి ఇంటికి వెళ్తారు. కూరగాయలు చేతికొచ్చినపుడు పొద్దున్నే వాటిని గంపల్లో నింపుకొని మార్కెట్‌కు తీసుకుపోయి అమ్ముకొని వచ్చిన తర్వాత కంపెనీకి పోవడం ఆయన దినచర్య. పంటలు వేసిన తర్వాత పొలం పనులను అతని భార్యనే చూసుకుంటారు. కూలీలతో పనిచేయించడం, పంటలకు కావాల్సిన ఎరువులను చల్లించడం, కలుపుతీయించడం, కూరగాయలను కోయించడం లాంటి వ్యవవసాయ పనులను ఆమెనే చూసుకుంటారు. దంపతులిద్దరూ కలిసి రోజంతా కష్టపడుతూ సంతోషంగా జీవనం సాగిస్తున్నారు. ఈయనకున్న రెండకరాల పొలంలో ఎకరంబావు భూమిలో మూడేళ్ల క్రితం కూరగాయలు పండించేందుకు పందిళ్లు వేశారు. ఇందుకు ఎకరాకు రూ.2లక్షల వరకు ఖర్చు రాగా అందులో ప్రభుత్వం సగం సబ్సిడీని అందించింది. పశువుల ఎరువు, కోడి ఎరువు లాంటి సేంద్రియ ఎరువులను వాడుతున్నారు. మూడేళ్ల నుంచి డ్రిప్ విధానం ద్వారా పందిళ్లతో బీర, కాకర, సొరకాయలను పండిస్తున్నాడు. యేడాదిలో మూడుసార్లు క్రాప్ తీస్తున్నాడు. పందిరి కింద విత్తనాలు నాటే ప్రదేశంలో కాలువలు తీసి అందులో ఎకరాకు 30 టన్నుల కోడి, పశువుల ఎరువులను చల్లి సాగుకు సిద్ధం చేసుకుంటాడు. మేడ్చల్ జిల్లాలో పందిరి విధానంతో ఎక్కువగా కాయకూరలను సాగుచేసే తూంకుంట ప్రాంతం నుంచి విత్తనాలను తీసుకొచ్చి ప్రైవేటు నర్సరీల నిర్వాహకులకు ఇస్తారు. వారు 21రోజుల పాటు మొక్కలను పెంచి ఇస్తారు. వాటిని తీసుకొచ్చి కూలీల చేత నాటిస్తారు. నర్సింలు ఎక్కువగా గోల్డన్ రకం బీర, వీన్‌ఆర్ రకం కాకర, సొరకాయ విత్తనాలను వాడుతున్నాడు. వాటితో పాటు పక్కన కొంత భూమిని కౌలుకు తీసుకొని అందులో వరి, మొక్కజొన్న పంటలను వేశాడు. మే చివరి వారంలో బీర మొలకులను నాటితే 40 రోజుల తర్వాత కాయకాయడం ప్రారంభమవుతుంది. రెండు నెలల వరకు (జూలై వరకు) పంట ఉంటుంది. ప్రస్తుతం సాగులో ఉన్న బీరకాయలకు మంచి గిట్టుబాటు ధర ఉంది. రోజుకు 4క్వింటాళ్ల కాయలు కోతకు వస్తాయి. ఈ పంట కాపు అయిపోయాక ఆగస్టు రెండో వారం తర్వాత కాకర సాగుకు సిద్ధమవుతారు. ఈ రకంగా పందిరిసాగుతో యేడాదికి మూడు పంటలు తీస్తూ అన్ని ఖర్చులు పోనూ పంటకు రూ. లక్ష వరకు సంపాదిస్తున్నట్లు నర్సింలు చెప్పాడు. ఈయన విత్తనాలను తూంకుంట నుంచి తీసుకొస్తారు, పురుగుల మందులను మాత్రం కిసాన్ కాల్ సెంటర్ అందించే సలహాలతో తీసుకొచ్చి 15 రోజులకొకసారి పిచికారీ చేస్తాడు. గత రబీ సీజన్‌లో నర్సింలు రెండెకరాల వరిపంటను సాగుచేశాడు. ఎకరాకు 38 క్వింటాళ్ల దిగుబడితో మండలంలోనే ఆదర్శంగా నిలిచాడు.



తెంపిన బీరకాయలను బాక్సుల్లో నింపుతున్న దృశ్యం



బీరకు మందులు పిచికారీ చేస్తున్న దృశ్యం

అదను ప్రకారం సాగు చేస్తే మంచి లాభాలు



కాయగూరలను ఏప్రిల్, మే నెలల్లో సాగుచేస్తే అధిక దిగుబడులు, లాభాలు వస్తాయి. సేంద్రియ ఎరువులతో, డ్రిప్ పద్ధతిని ఉపయోగించి సాగుచేయడం అలవాటు చేసుకుంటే మంచిది. ఒక్కసారి లాభాలు కనిపిస్తే ఇక కూరగాయ సాగును వదులుకోరు. ప్రభుత్వం సబ్సిడీపై చిన్న ట్రాక్టర్‌ను అందిస్తే బాగుంటుంది. పందిరిసాగు గురించి దరఖాస్తు చేస్తే మండలంలోనే మొదటిసారి నాకే సబ్సిడీ మంజూరైంది. సద్వినియోగం చేసుకున్నా.

- నర్సింలు

సాగు పనులంటే ఎంతో ఇష్టం

మా ఆయనకైనా, నాకైనా పొలం పనులంటే చాలా ఇష్టం. వ్యవసాయ పనులన్నీ నేనే చూసుకుంటా. కూరగాయల సాగుతో మంచి ఆదాయం వస్తుంది. కొత్త పద్ధతులతో సాగు చేస్తున్నందున దిగుబడులు కూడా మంచిగొస్తున్నాయి. వరిపంటలతో పాటు కూరగాయ పంటలను వేస్తున్నందున కష్టం ఎక్కువవుతున్నా ఎపుడూ పైసలు చేతిలో కనిపిస్తున్నాయి. నా భర్త సెలవు రోజుల్లో పూర్తిగా పొలం పనులే చూసుకుంటాడు.

- జ్యోతి (నర్సింలు భార్య)

నూతన జిల్లాల వారీగా డీఎస్సీని ప్రకటించాలి

● కొత్త జిల్లాల డీఎస్సీ సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి మహబూబ్‌అలీ

ఉద్యోగపర్వం



నూతన జిల్లాల వారీగా డీఎస్సీని ప్రకటించాలి. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు త్వరలో ప్రభుత్వం ప్రకటించనున్న డీఎస్సీని కొత్త జిల్లాలను దృష్టిలో ఉంచుకుని ప్రకటించాలి. మూడేళ్లుగా నిరుద్యోగులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నా.. ఉపాధ్యాయ ఖాళీలను ప్రభుత్వం భర్తీ చేయలేదు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని న్యాయస్థానాలు ఆదేశించినా ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కిస్తోంది. ప్రభుత్వ తీరుపై న్యాయస్థానాలు ఎన్ని మొట్టికాయలు వేసిన నేతల్లో చలనం లేదు. కొత్త జిల్లాల ప్రకారం నియామకాలు చేపట్టి మారుమూల సరిహద్దు ప్రాంతాల సమగ్రాభివృద్ధికి అవకాశం కల్పించాలని కోరుతున్నాం. కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారానే సమగ్ర తెలంగాణ అభివృద్ధి సాధ్యమని భావించిన సీఎం కేసీఆర్ అదే తరహాలో డీఎస్సీ నియామకాలు చేపడితేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుంది.

- పుల్‌కల్

వేంకటేశ్వరుడి సన్నిధిలో పెళ్లి.. పదికాలాలు పదిలం

భక్తి

● బెల్లంకొండ శ్రీనివాసచార్యులు, కల్యాణ సుందర వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి





పుల్‌కల్ మండలం సింగూరు గ్రామంలో వెలసిన కల్యాణ సుందర వెంకటేశ్వరస్వామి ఆలయంలో పెళ్లిళ్లు నిర్వహిస్తే పదికాలాల పాటు పదిలంగా ఉంటాయి. ధూప, దీప, నైవేద్యాలతో, నిత్య కల్యాణం, పచ్చతోరణంలా విరాజిల్లుతున్న వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. సింగూరు వేంకటేశ్వర స్వామి ఆలయంగా ఇది ప్రసిద్ధి చెందింది. సంగారెడ్డితో పాటు జోగిపేట, సదాశివపేట, జహీరాబాద్, నారాయణఖేడ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడికి వస్తుంటారు. సమీపంలోనే ప్రాజెక్టు ఉండటంతో సందర్శకుల తాకిడి ఎక్కువ. సింగూరు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో దాదాపు ముప్పై ఏళ్ల క్రితం నీటి పారుదల శాఖ అధికారులు, అప్పటి కాంట్రాక్టర్లు అందజేసిన విరాళాలతో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఆలయ ప్రాంగణంలో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలతో పాటు రాజకీయ పార్టీల నాయకులు సభలు, సమావేశాలు సైతం నిర్వహిస్తుంటారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు సంబంధించిన ఉసిరి, రాగి, మేడి చెట్లు ఉండటంతో ఆయల దర్శనకు వచ్చిన భక్తులు ఆయా చెట్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. దీంతో మనశ్శాంతి, ఆరోగ్యం లభిస్తుంది. రుణబాధలు దూరమవుతాయి.

- పుల్‌కల్

కాలేజీ బస్సును అటకాయించి
అమ్మాయిలపై రసాయన దాడి

పుల్కల్: ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలకు చెందిన బస్సుపై గుర్తు తెలియని దుండగులు దాడిచేసిన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. ఘటన వివరాలిలా ఉన్నాయి. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలకు చెందిన టీఎస్15 యూసీ 2989 నంబరు గల బస్సు సంగారెడ్డి నుంచి జోగిపేటకు వెళ్తున్నది. మండలంలోని వెంకటకిష్టాపూర్, వెండికోల్ గ్రామాలకు చెందిన విద్యార్థులను దించేందుకు వెళ్తుండగా మూడు బైక్‌లపై వచ్చిన తొమ్మిది మంది దుండగులు శివంపేట శివారులో బస్సును అటకాయించారు. తమ వెంట తెచ్చుకున్న రసాయన పౌడర్‌ను బస్సులోని విద్యార్థులపై చల్లారు. దీంతో ఓ విద్యార్థిని ముఖంపై పడింది. ఇది గమనించిన మిగతా విద్యార్థులు దుండగులను పట్టుకునేందుకు యత్నించగా పారిపోయారు. గాయపడిన విద్యార్థినిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కళాశాల బస్సు డ్రైవర్ రాంశెట్టి ఫిర్యాదు మేరకు పుల్కల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఏటీఎంలో చోరీకి విఫలయత్నం

గుమ్మడిదల: ఏటీఎంలో దుండగులు చోరీకి విఫలయత్నం చేసిన సంఘటన జిన్నారం మండలం ఐడీఏ బొల్లారంలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం బొల్లారంలోని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న యాక్సిస్ బ్యాంక్ ఏటీఎంలో మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు నగదు చోరీకి విఫలయత్నం చేశారని, నగదు రాకపోవడంతో వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై సీఐ సతీ‌ష్‌రెడ్డిని వివరణ కోరగా తమకు బ్యాంకు నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

గృహిణి ఆత్మహత్య

గుమ్మడిదల: జిన్నారం మండలం బొల్లారం గ్రామంలో గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. సీఐ సతీ‌ష్‌రెడ్డి కథనం ప్రకారం గ్రామానికి చెందిన పందిరి తులసి(26) భర్త రవితో గొడవపడి, ఎవరు లేని సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వీరిది శ్రీకాకుళం జిల్లా టెక్కలి గ్రామానికి చెందిన వారని సీఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

స్టాంప్ డ్యూటీ, సీనరేజ్ బిల్లులు చెల్లించండి

- **జడ్పీ సీఈవో రవికుమార్‌కు జడ్పీటీసీల వినతి**



జడ్పీ సీఈవో రవికుమార్‌కు వినతిపత్రాన్నిస్తున్న జడ్పీటీసీలు

సంగారెడ్డి రూరల్: స్టాంప్ డ్యూటీ, సీనరేజ్ చార్జీల బిల్లులు చెల్లించాలని మంగళవారం సంగారెడ్డిలో జడ్పీ సీఈవో రవికుమార్‌కు టీడీపీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గడీల శ్రీకాంత్‌గౌడ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కుంచాల ప్రభాకర్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్, మండల ప్రజాపరిషత్, గ్రామ పంచాయతీలకు రావలసిన స్టాంప్ డ్యూటీ, సీనరేజ్ చార్జీలు గత 16 నెలల నుంచి తమకు రావలసిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం వాడుకుని లోకల్ బాడీలకు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం తమకు ఇవ్వాల్సిన డబ్బును ఇవ్వకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడిందని, ఆ సొమ్మును వెంటనే చెల్లించి అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

'తారా' అధ్యాపకుల నిరసన



కళాశాల ఆవరణలో నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

సంగారెడ్డి అర్బన్: తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం పిలుపు మేరకు 7వ వేతన సవరణ సంఘం సిఫారసులను త్వరగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 7వ వేతన సవరణను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉన్నత విద్యా విధానాన్ని పటిష్ఠపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శంకర్‌కుమార్, విద్యాసాగర్, కరుణాకర్, మోహన్‌రావు, జ్యోత్స్న, కిషన్, రవి పాల్గొన్నారు.

ఊర కుక్కల దాడిలో గొర్రెల మృతిపై గొర్రె కాపరుల నిరసన

- **గొర్రెలకు రక్షణ కల్పించాలని గ్రామ పంచాయతీకి విన్నవించినా పట్టించుకోలేదు**
- **గుమ్మడిదల గ్రామ గొర్రె కాపరుల ఆందోళన**

గుమ్మడిదల: ఊర కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందడాన్ని నిరసిస్తూ మంగళవారం గుమ్మడిదలలో గొర్రె కాపరులు రోడ్డెక్కి ధర్నా చేశారు. బాధితుల కథనం ప్రకారం.. గుమ్మడిదల మండల కేంద్రంలో సోమవారం రాత్రి తునికి లక్ష్మయ్యకు చెందిన రెండు గొర్రెలపై ఊర కుక్కలు దాడి చేసి చంపాయి. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన గొర్రె కాపరులు మృతిచెందిన రెండు గొర్రెలను పంచాయతీ ఆవరణలోకి తీసుకొచ్చి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. కొన్ని రోజులుగా ఊర కుక్కల దాడి నుంచి గొర్రెలకు రక్షణ కల్పించాలని పంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించకపోవడంతో నిరసన తెలియజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ మేరకు సర్పంచ్ ఇందెల సురేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి తదితరులు వారికి నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.



గొర్రెల కళేబరాలతో రోడ్డుపై ధర్నా చేస్తున్న గొర్రె కాపరులు

26 నుంచి రాజీవ్ స్వగృహ ఇళ్లకు ఆన్‌లైన్ బుకింగ్!

- **మూడు నెలల పాటు అవకాశం**
- **ప్రభుత్వ ఉద్యోగులు స్పందించకుంటే ఇతరులకు అవకాశం**

హైదరాబాద్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ స్వగృహ ప్రాజెక్టు ద్వారా నిర్మించిన ఇళ్లను ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ నెల 26 నుంచి ఆన్‌లైన్ బుకింగ్‌లను ప్రారంభించనున్నారు. ముందు ప్రకటించినట్టుగానే కేవలం మూడు నెలల గడువును మాత్రం ఇవ్వనున్నారు. మూడు నెలల్లో ఉద్యోగులు ఇళ్ల కొనుగోలు కోసం నమోదు చేసుకోకపోతే ఇతరులకు విక్రయించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. రాజీవ్ స్వగృహ ఇళ్లను ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించిన నాటి నుంచే ఉద్యోగులు వాటి ధరల పట్ల కాస్త నిరాసక్తిగానే ఉన్నారు. కొంతకాలం క్రితం కొందరు ఉద్యోగ సంఘాల నాయకులు వెళ్లి ధరల విషయంలో కొంత వెసులుబాటు కల్పించాలని కోరినా ప్రభుత్వం ససేమిరా అనడంతో ఏం చేయాలన్న దానిపై తర్జన భర్జన పడుతున్నారు. ఉద్యోగులు ఈ ఇళ్లను కొనుగోలుకు మూడు నెలల గడువే ప్రభుత్వం ఇచ్చింది. ఆన్‌లైన్ బుకింగ్‌కు స్పందన రాకపోతే ఇతరకు ఈ గృహాలను అమ్మే విషయాన్ని పరిశీలిస్తామని అధికారులు తెలిపాపారు. కాగా బండ్లగూడలో నిర్మించిన 3,719 ఇళ్లను మొదటి దశలో విక్రయించనున్నారు. పారదర్శకంగానే ఇళ్లను విక్రయించడానికి రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ తరపున ఆన్‌లైన్ ప్రక్రియను 26 నుంచి ప్రారంభించనున్నారు. సెక్రటేరియట్‌లో గృహనిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా ఆన్‌లైన్ బుకింగ్ వెబ్‌సైట్‌ను ప్రారంభించనున్నారు. దీనికోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రత్యేక అప్లికేషన్‌ను అభివృద్ధి చేసింది. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అన్ని మౌలిక సదుపాయాలతో ఫ్లాట్‌లను నిర్మించింది. ప్రస్తుతం 2750కి పైగా ఫ్లాట్‌లు సిద్ధంగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. మరికొన్ని నిర్మాణం పూర్తిచేసుకుంటున్నాయన్నారు. మొదటి దశలో బండ్లగూడలో 2245 ఫ్లాట్‌లను, పోచారంలో 1474 ఫ్లాట్లను రాజీవ్ స్వగృహ అధికారులు విక్రయించనున్నారు. ప్రతి ఫ్లాట్‌కు ప్రత్యేకంగా ధరను నిర్ణయించి అమ్మకాలు చేయనున్నారు. బండ్లగూడలో నిర్మాణం పూర్తిచేసుకున్న ఇళ్లకు చ. అడుగుకు రూ.1900, సెమీ ఫినిష్ ఫ్లాట్స్‌కు రూ.1700గా నిర్ణయించారు. పోచారంలో పూర్తయిన ఫ్లాట్స్‌కు చ. అడుగుకు రూ.1700, సెమి ఫినిష్ వాటికి రూ.1500 నిర్ణయించారు. ఈ ఫ్లాట్ల అమ్మకం ద్వారా ప్రభుత్వానికి దాదాపు రూ.545 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

అంతర్ జిల్లా అథ్లెటిక్స్‌లో మెరిసిన ఆణిముత్యాలు

కాగజ్‌నగర్: కుమరం భీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని అంతర్ జిల్లాల నవోదయ అథ్లెటిక్, సైన్స్ ఫెయిర్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. మంగళవారం ఉదయం జావెలిన్ త్రో, లాంగ్ జంప్, 100 మీటర్ల పరుగు పందెం, 800 ట్రాక్ మీటర్లు, 5 కిలోమీటర్ల పరుగు పందెం, హర్డిల్స్, ట్రిపుల్ జంప్, షాట్‌పుట్ పోటీలు నిర్వహించారు. సాయంత్రం ముగింపు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పీఈటీలు, నవోదయ విద్యాలయం సిబ్బంది, 9 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలు వీరే

అథ్లెటిక్ విభాగంలో అంతర్ జిల్లా నవోదయ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారుల వివరాలను నిర్వాహకులు, ప్రిన్సిపాల్ మంగళవారం సాయంత్రం ప్రకటించారు. అండర్-19 విభాగంలో డిస్కస్‌త్రో ఎల్.వెంకట్(వరంగల్) ప్రథమ, కె.వరఘురాం(మహబూబ్‌నగర్) ద్వితీయ, బి.నిశిత్(మెదక్) తృతీయ, హైజంప్ విభాగంలో పి.సాయికుమార్ (ఆదిలాబాద్) ప్రథమ, ఎం.సాయిప్రదీప్(రంగారెడ్డి) ద్వితీయ, 5 కిలోమీటర్ల పరుగుపందెంలో ఎ.కార్తీక్(ఆదిలాబాద్) ప్రథమ, వి.చంద్రశేఖర్(రంగారెడ్డి) ద్వితీయ, ఎ.పృథ్వీరాజ్(మెదక్) తృతీయ, 5 కిలోమీటర్ల నడకలో జె.ఉదయ్(వరంగల్) ప్రథమ, ఎన్.సాయికార్తిక్(ఆదిలాబాద్) ద్వితీయ, 800 మీటర్ విభాగంలో వై.బార్గవ్(నల్గొండ) ప్రథమ, ఎం.అకాష్(మెదక్) ద్వితీయ, అండర్-19 బాలికల విభాగంలో లాంగ్ జంప్ యు.స్వర్ణలత(మెదక్) ప్రథమ, బీసీ మహేశ్వరి(మహబూబ్‌నగర్) ద్వితీయ, ఆర్.సాయి ప్రసన్న(ఆదిలాబాద్) తృతీయ సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే డిస్క్ త్రోలో డి.లిఖిత(కరీంనగర్) ప్రథమ, డి.అఖిల(మహబూబ్‌నగర్) ద్వితీయ, 800 మీటర్ల ట్రాక్ ఈవెంట్‌లో టి.గౌతమి(మహబూబ్‌నగర్) ప్రథమ, ఎం.విజయలక్ష్మి(ఆదిలాబాద్) ద్వితీయ, 200 మీటర్ల ట్రాక్ ఈవెంట్‌లో బి.నిహారిక(మహబూబ్‌నగర్) ప్రథమ, వి.మనుష(ఆదిలాబాద్) ద్వితీయ, షాట్‌పుట్‌లో కె.పవిత్ర(మెదక్)ప్రథమ, బీసీ మహేశ్వరి(మహబూబ్‌నగర్) ద్వితీయ, ఎ.శిరీష(ఆదిలాబాద్) తృతీయ, ట్రిపుల్ జంప్ విభాగంలో కె.రవళి(మెదక్) ప్రథమ, బీసీ మహేశ్వరి(మహబూబ్‌నగర్) ద్వితీయ, ఆర్.రాజేశ్వరి(ఆదిలాబాద్) తృతీయ, హైజంప్‌లో లక్ష్మిబార్గవి(నల్గొండ) ప్రథమ, 100మీటర్ల హర్డిల్స్ యు.స్వర్ణలత(మెదక్) ప్రథమ, 5కిలో మీటర్ల పరుగు పందెంలో డి.అఖిల(మహబూబ్‌నగర్) ప్రథమ స్థానంలో నిలిచారు. అండర్-17 బాలుర విభాగంలో హై జంప్‌లో పి.అనీల్‌కుమార్(ఆదిలాబాద్) ప్రథమ, ఎం.జగపత్‌నాయక్(మహబూబ్‌నగర్) ద్వితీయ, 100మీటర్ల విభాగంలో కె.దినేష్(మహబూబ్‌నగర్) ప్రథమ, ఎల్.ఈశ్వర్(వరంగల్) ద్వితీయ, ఎస్.దత్తు(నిజామాబాద్) తృతీయ, 3 కి.మీ. రన్నింగ్ విభాగంలో కుమార్ శంకర్(రంగారెడ్డి) ప్రథమ, జి.అఖిల్(వరంగల్) ద్వితీయ, ఎం.జగపతినాయక్(మహబూబ్‌నగర్) తృతీయ, లాంగ్ జంప్ విభాగంలో ఎం.కృష్ణ(నల్గొండ) ద్వితీయ, బయాఖాన్(రంగారెడ్డి) తృతీయ స్థానాల్లో నిలిచారు.



ముగింపు వేడుకల్లో పాల్గొన్న 9 జిల్లాల క్రీడాకారులు

అఫిడవిట్

కె. రంగయ్య, తండ్రి కె. ఎల్లయ్య, వయస్సు సుమారు 66 సంవత్సరాలు, వృత్తి : రిటైర్డ్ BHEL ఉద్యోగి, నివాసం : ఇం.నం. 423, పాత MIG BHEL, రామచంద్రాపురం, సంగారెడ్డి జిల్లా-502032, తెలంగాణ అయిన నేను ఇందుమూలంగా తెలియజేయాలి అనుకుంటున్నది ఏమనగా, తేది 14.08.2017 న సుమారు 1600 గం. ప్రాంతంలో MIG-II BHEL నుండి ఆర్.సి పురంకు ఆటోలో ప్రయాణం చేస్తున్న సమయంలో సంగారెడ్డి ఆర్.ఓ. వద్ద నమోదైన డాక్యుమెంట్ నం 3116 తేది 02.06.2001 ప్రకారం నా కన్వేయన్స్ డాక్యుమెంట్ ఒరిజినల్ డీడ్ పోయినది/కనిపించుట లేదు. దానిని కనుగొనుటకు నా శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేసాను. కానీ నిష్ఫలం అయ్యాయి. రిజిస్ట్రార్ కార్యాలయం నుండి నా డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ కాపీ నేను అడిగితే సంబంధిత అథారిటీలు FIR రిపోర్ట్ అడిగారు. నా ఒరిజినల్ డాక్యుమెంట్స్ నేను పొందినచో సంబంధిత అథారిటీలకు దానిని తెలియజేస్తానని నేను వాగ్దానం చేస్తున్నాను.

సం/- పేరు: కె. రంగయ్య, తండ్రి కె ఎల్లయ్య,
డాక్యుమెంట్ నం: 3116, తేది : 02.06.2001,
శైలజ ఓగిరాల, అడ్వోకేట్ & నోటరీ,
B.H.E.L., MIG-1110, ఆర్.సి.పురం,
హైదరాబాద్-500 032. సెల్: 9948292606

PUBLIC NOTICE

The General Public is hereby inform that Sri Boya Ravikumar S/o. B. Chinna Venkateswarlu R/o H.No:4-7-51,Prashanth Nagar,Sangareddy Dist. My Client M/s SHRIRAM CITY UNION FINNACE LTD. Sangareddy Branch. Sangareddy Dist. with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

All That The Open Plot No.9, Admeasuring 170 Sq.yrds. At Malkapur Village, Kondapur Mandal, Sangareddy Dist. And Bounded by: **North:** Plot No:10. **South:** Plot No:8. **East:** 30 feet Road. **West:** Plot No:20. of my client if any person. / Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (7) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no Ill party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- K SRINIVAS RAO, C.KAPIL DEV
Advocates,
Off: 4-7-226/109, Sakethnagar,
Vikarabad, R.R. Dist - 501101,
Ph: 9246362213.9346647599.

PUBLIC NOTICE

The General Public is hereby informed that Smt. Kakati Pyditalli W/o. K.Arjun Rao R/o H.No: 19-12/1, NGOs Colony, Narsapur, Medak Dist. My Client M/s SHRIRAM CITY UNION FINNACE LTD, Sangareddy Branch, Sangareddy Dist., with a requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY

All that the House bearing No.19-12/1, Admeasuring 381 Sq.yrds. At Narsapur Village And Mandal, Medak Dist. And Bounded by: **North:** GP Road. **South:** GP Road. **East:**GP Road. **West:** GP Road. of my client if any person / Institution if having objections, claims interest disputed for the above, intended transaction he/she/they may contact the undersign with document proof substantiating his/her/their objections claims details if disputes etc., within (7) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no Ill party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- K. SRINIVAS RAO, C.KAPIL DEV
Advocates,
Off: 4-7-226/109, Sakethnagar,
Vikarabad, R.R. Dist - 501101,
PH: 9246362213.9346647599.

LOANS

★ DHILLON HERE PURCHASE PVT. LTD. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు. బ్యాంక్ రిజక్ట్ చేసిన / సివిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. **Ph: 7087000606** AJH-281

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి

● నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
● సంగారెడ్డి డీఎస్పీ తిరుపతన్న



శాంతి సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ తిరుపతన్న

సదాశివపేట: ప్రజలంతా శాంతియుత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని సంగారెడ్డి డీఎస్పీ తిరుపతన్న సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతి సమావేశంలో డీఎస్పీ తిరుపతన్న మాట్లాడారు. సామూహిక ఉత్సవాలను, పండగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. అదే సమయంలో శాంతి భద్రతలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రజలందరిపై ఉందన్నారు. ఉత్సవాల సమయంలో ఎవరు కూడా పోలీసు శాఖ విధించిన నిషేదాజ్ఞలను ఉల్లఘించరాదన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారి పట్ల పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాల్సి వస్తోందన్నారు. ప్రధానంగా ముందస్తు అనుమతులు ఎలాంటి డీజేసౌండ్‌లు ఏర్పాటు చేయవద్దన్నారు. భారీ వినాయక మండపాల ఏర్పాటు విషయంలో సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారుల సూచనలను పాటించాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఇ.అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఇసాక్‌అబ్‌ఖాన్, ఎస్‌ఐ కె.రాజు, మత పెద్దలు పాండురంగరావురాందాసు, అబ్దుల్‌రహమాన్‌ఖాస్మీ, అంజద్‌హుసేన్, అన్ని వార్డుల కౌన్సిలర్లు, సామూహిక ఉత్సవ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

గొల్లకుర్మల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

● రాష్ట్రంలో 7,925 సొసైటీలు
● 7.60 లక్షల మందికి సభ్యత్వం
● 13,8,132 మేకలు గొర్రెల పంపిణీ
● మేకలు, గొర్రెల అభివృద్ధి ఫెడరేషన్ చైర్మన్ రాజయ్య


సంగారెడ్డిలోని జడ్పీ సమావేశ మందిరంలో విలేకరులతో మాట్లాడుతున్న మేకలు, గొర్రెల అభివృద్ధి ఫెడరేషన్ చైర్మన్ రాజయ్య

సంగారెడ్డి రూరల్ : గొల్లకుర్మల అభివృద్ధికి దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం కేసీఆర్ ప్రత్యేక స్థానం కల్పించారని గొల్లకుర్మల అభివృద్ధి ఫెడరేషన్ చైర్మన్ రాజయ్య యాదవ్ అన్నారు. సంగారెడ్డిలోని జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గొల్లకుర్మల సొసైటీలు 7,925 ఉన్నాయని, వీటిలో 7.60 లక్షల మందికి సభ్యత్వం పొంది ఉన్నారని వెల్లడించారు. ఈ పథకంలో 18 సంవత్సరాలు నిండిన యువకుల నుంచి మొదలుకొని భర్తలు మృతి చెందిన వారిని కూడా ఈ పథకంలో మానవతా దృక్పథంతో సభ్యులుగా చేర్చుకుంటున్నామన్నారు. ఏ పథకంలో లేని విధంగా 75 శాతం సబ్సిడీలపై యూనిట్‌లను అందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 13,8,132 మేకలు గొర్రెల పంపిణీ చేశామని అన్నారు. గొల్లకుర్మల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్‌కు సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ పథకాన్ని గొల్లకుర్మలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ రాజమణి, మురళి యాదవ్, డా.శ్రీహరి, కిష్టయ్య పాల్గొన్నారు.

హరిత దళాల ఏర్పాటు వంద శాతం పూర్తి చేయాలి

అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌కుమార్

సంగారెడ్డి అర్బన్: జిల్లాలో హరిత దళాల ఏర్పాటు, జియో కోఆర్డినేటర్ వందశాతం పూర్తి చేయాలని అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌కుమార్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. హైదరాబాద్ సచివాలయం నుంచి మంగళవారం అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ పి.కె.ఝుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా హరిత హారం లక్ష్యాల పురోగతి, హరిత దళాల ఏర్పాటు, జియో కో ఆర్డినేట్స్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో , హెచ్‌ఎండీఏ పరిధిలో ఎక్కువ మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు నాటడంలో ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాలు పూర్తి చేసినప్పుడే, జిల్లా లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలుతామని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు కోటి మొక్కలు నాటడం జరిగిందని, 9,777మంది సభ్యులతో 868 హరిత దళాల గ్రూపులను ఏర్పాటు చే శామని జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్ కుమార్‌కు తెలిపారు. అదే విధంగా 35.98లక్షల జియో కోఆర్డినేట్ పూర్తి చేశామని జేసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు, ప్లాంటేషన్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌కుమార్


సంగారెడ్డి కలెక్టరేట్ నుంచి మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు

చెరువుల పనులను త్వరగా పూర్తి చేయాలి

ఇరిగేషన్ శాఖ ఎస్ఈ పద్మారావు

రాయికోడ్: మిషన్ కాకతీయ మూడో విడత చేపడుతున్న చెరువుల మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఈ పద్మారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సింగితం, ఎనికేపల్లి, జంబ్గీ(కె) గ్రామాలలో జరుగుతున్న మిషన్ కాకతీయ పనులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేసి ఉపయోగంలోకి తేవాలని ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. పనులు నాణ్యవంతంగా ఉండాలన్నారు. పనుల్లో అక్రమాలకు తావులేకుండా చూడాలన్నారు. పనులను వెంటనే పూర్తి చేసి రైతులకు ఉపయోగంలోకి తేవాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిషన్ కాకతీయ పనుల వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వర్షాలు కురిసే సరికి చెరువుల పనులను పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డీఈ ఉదయభాస్కర్, ఏఈ జానకీరాం, మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు చేవేళ్ల విఠల్, రైతులు బక్కన్న, శ్రీశైలం, వీరారెడ్డి పాల్గొన్నారు.


జంబ్గీ(కె) గ్రామంలోని మత్తడి పనులను పరిశీలిస్తున్న ఇరిగేషన్ శాఖ ఎస్ఈ పద్మారావు

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు


సమావేశంలో మాట్లాడుతున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త అరవ రామకృష్ణ

రామచంద్రాపురం: రామచంద్రాపురం పట్టణంలో ప్రముఖ సినీ నటుడు చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కృష్ణదేవ రాయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈఎస్‌ఐ ఆసుపత్రిలోని రోగులకు చిరంజీవి జన్మదిన సందర్భంగా పండ్లను పంచిపెట్టారు. అనంతరం జన్మదిన కేక్‌ను కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త, యూత్ గౌరవ అధ్యక్షులు అరవ రామకృష్ణ మాట్లాడుతూ చిరంజీవి నటించిన పలు సామాజిక చిత్రాలతో సమాజంలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయన్నారు. చిరంజీవి ఇచ్చిన స్ఫూర్తితో యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు టి.విష్ణుమూర్తి, అప్పారావు, ఆర్‌జెఎన్ ప్రసాద్, నాగప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రుబెల్లా వ్యాక్సినేషన్

పుల్‌కల్ : తట్టు వ్యాధి నివారణకు రుబెల్లా టీకా కార్యక్రమం మండలంలో కొనసాగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం హున్నాపూర్ గ్రామంలోని తొమ్మిది నెలల న్నారుల నుం 15 ఏళ్లలోపు పిల్లకు టీకాలు ఇచ్చారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రుబెల్లా టీకా చేశారు. వచ్చే నెల వరకు టీకాలు ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుందని (పాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీరాములు తెలిపారు. టీకాలు వేసే కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు సేవలందిస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్త సునీత, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వీరప్ప, ఆశా వర్కర్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.


హున్నాపూర్‌లో చిన్నారులకు టీకా ఇస్తున్న ఆరోగ్య సిబ్బంది

ప్రభుత్వం 1044 మెమోను రద్దు చేయాలి

న్యాల్‌కల్: రాజ్యాంగం స్థానిక సంస్థలకు ఇచ్చిన అధికారాలను టీఎస్‌ఐఐసీకి బదలాయించడానికి తీసుకువచ్చిన 1044 మెమోను రద్దు చేయాలని రైతు సంఘం కిసాన్ సభ ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, భూనిర్వాసితుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకట్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గంగ్వార్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన రైతుకు నష్టం కలిగే 2017చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొని వారు మాట్లాడారు. జహీరాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న నిమ్జ్ పరిధిలోని 17 గ్రామాలకు రాజ్యాంగం కల్పించిన అధికారాలను టీఎస్‌ఐఐసీకి బదలాయించడం రాజ్యాంగ ఉల్లంఘనమన్నారు. స్థానిక సంస్థల అధికారాలను పెంచాలని ఉద్యమాలు చేస్తుంటే ఉన్న అధికారాలను తగ్గించడం టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి సరికాదన్నారు. రైతులకు, ప్రజలకు నష్టం వాటిల్లే 1044మెమోను వెంటనే రద్దు చేయాలని, లేని ఎడల గ్రామగ్రామాన రైతులకు చైతన్యం కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో భూసేకరణ చట్టాన్ని, కోర్టు తీర్పులను దిక్కరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేస్తుందన్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని సవరణ పేరుతో 2017 భూసేకరణ చట్టం చేయడమే రైతు వ్యతిరేకానికి నిదర్శనమన్నారు. నిమ్జ్ భూబాధిత సంఘం అధ్యక్షుడు రాంచందర్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విలాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, గణపతిదీక్షితులు, సంగారెడ్డి, గుండారెడ్డి పాల్గొన్నారు.


సదస్సుకు హాజరైన రైతులు


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రైతు సంఘం కిసాన్ సభ ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడు

కాళేశ్వరం ప్రాజెక్టుపై

నేడు అభిప్రాయ సేకరణ

• 'ఖేడ్'లో 4 మండలాల ప్రజలతో సమావేశం

సంగారెడ్డి టౌన్: జిల్లాలోని నాలుగు మండలాల్లోని ఆయకట్టుకు సాగు నీరందించేందుకు నిర్మించతలపెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుపై నేడు నారాయణఖేడ్‌లో అధికారులు ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నారు. అందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. ఆయా మండలాల్లో బోర్లు, వర్షాధారంగా సాగు చేసే భూములకు కాల్వల ద్వారా నీరందించేందుకు ప్రభుత్వం కార్యాచరణను ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు 19 ప్యాకేజీల్లో భాగంగా నారాయణఖేడ్, అందోల్, హత్నూర, కల్హేర్ మండలాల్లోని 38 గ్రామాలకు నీరు సరఫరా కానున్నది. ఈ ప్యాకేజీలో సంగారెడ్డి జిల్లాలోని నాలుగు మండలాలతో పాటు మెదక్ జిల్లాలోని 8 మండలాలకు లబ్ధి చేకూరనున్నది. ఈ క్రమంలో మల్లన్న సాగర్ నుంచి సింగూర్ ప్రాజెక్టు వరకు ప్రధాన కాల్వను తవ్వనున్నారు. దీనికి అనుసంధానంగా మరో రెండుకాల్వలతో నాలుగు మండలాల్లోని 38 గ్రామాలకు నీరందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నది. సింగూరులో నీరు లేని సమయంలోనూ మల్లన్న సాగర్ ద్వారా తరలించిన ఈ కాల్వల ద్వారా ఇవ్వనున్నారు. 19వ ప్యాకేజీకి సంబంధించిన ప్రధాన కాల్వ నర్సాపూర్ మండలంలోని మహ్మదాబాద్ వద్ద ప్రారంభమై పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట వద్ద సింగూరులో కలవనున్నది. ఈ ప్యాకేజీలోని కుడికాల్వ-1 ద్వారా 78 వేల ఎకరాలకు, కుడికాల్వ-2 ద్వారా 39 వేల ఎకరాలకు సాగు నీరందనున్నది. ఈ ప్రాజెక్టు కోసం జిల్లాలో 243.38 ఎకరాల భూమిని కాల్వల నిర్మాణానికి సేకరించనున్నారు.

రుబెల్లా టీకాలను విధిగా వేయించాలి

• రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మల్లెపల్లి సోమిరెడ్డి

రామచంద్రాపురం: తట్టు నివారణకు ప్రభుత్వం పంపిణీ వ్యాక్సిన్లను తల్లిదండ్రులు పిల్లలకు విధిగా వేయించాలని రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మల్లెపల్లి సోమిరెడ్డి సూచించారు. చిన్నారులు ఆరోగ్యవంతంగా ఉండాలనే సంకల్పంతో మీజిల్స్-రుబెల్లా టీకాను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. మంగళవారం తెల్లాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మీజిల్స్-రుబెల్లా టీకాలను వైద్య సిబ్బంది విద్యార్థులకు వేశారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన సొమిరెడ్డి, ఉపసర్పంచ్ దేవేందర్‌యాదవ్ వ్యాక్సిన్ ప్రాధాన్యాన్ని తల్లిదండ్రులకు వివరించారు.

60 రోజులు

త్రీఆర్స్ సాధనకు కొత్త ప్రణాళిక

విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు కార్యాచరణ

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు

ఆగస్టు 1 నుంచే ప్రారంభం

స్కూళ్లలో మొదలైన కసరత్తు



న్యాల్‌కల్ పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్ (ఫైల్)

సంగారెడ్డి అర్బన్: విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు విద్యాశాఖ సరికొత్త కార్యాచరణను చేపట్టింది. చతుర్విద ప్రక్రియలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. ఇందుకు 60రోజుల ప్రణాళిక అమలుకు శ్రీకారం చుట్టింది. ఆగస్టు 1 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో నవంబరు 1 వరకు కొనసాగనుంది. 3నుంచి 9వ తరగతి విద్యార్థులకు కార్యక్రమంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అమలు చేయనున్నారు.

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు

జిల్లాలో 1,727 ప్రభుత్వ పాఠశాలలుండగా వాటిలో 2,19,575 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వారిలో అభ్యసన సామర్థ్యం మెరుగుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించారు. త్రీఆర్స్ (రీడింగ్, రైటింగ్, రీజనింగ్) సామర్థ్యాల పెంపునకు విద్యార్థులకు బేస్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. వారికి వచ్చిన మార్కుల ఆధారంగా వారి సామర్థ్యాల సాధనకు రెండు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రెగ్యులర్ తరగతులు నిర్వహిస్తారు. మధ్యాహ్నం నుంచి చదవడం, రాయడం, లెక్కలు చేయడంలో ప్రతి విద్యార్థి సాధించాల్సిన కనీస సామర్థ్యాలకోసం కార్యాచరణ రూపొందిస్తారు. విద్యార్థుల స్థాయి ఆధారంగా సామర్థ్యమున్నవారు, లేనివారు అని గ్రూపులుగా విభజిస్తారు. వాటిలో ప్రతి పీరియడ్‌లో మూడు బృందాలను తెలుగు, ఆంగ్లం, గణితాన్ని మార్చిమార్చి వచ్చేలా ప్రణాళిక రూపొందిస్తారు. పదో తరగతికి వెళ్లే ఉపాధ్యాయులు మినహా మిగతా వారు ఏదో ఒక గ్రూపునకు వెళ్లి తాను బోధించే సబ్జెక్టు విద్యార్థికి చెప్పాల్సి ఉంటుంది. చతుర్విద ప్రక్రియలో భాగంగా గణితంలో కూడికలు, తీసివేత, భాగాహారం, గుణకారం లెక్కలు, అలాగే చదవడం, రాయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉన్నత స్థాయి కనీస సామర్థ్యాల సాధన కార్యక్రమాన్ని 60రోజుల పాటు రోజువారీగా నిర్వహిస్తారు. నైపుణ్యం తక్కువున్న వారికి రాత రూపంలో ఉన్న, రాత రూపంలో లేని లెక్కలు సాధించేలా అభ్యస దీపిక ప్రణాళిక ఆధారంగా కనీస సామర్థ్యాలు సాధించేలా 60 రోజుల పాటు బోధిస్తారు.

పక్కా ప్రణాళికతో....

చదవడం, రాయడం వంటి వాటిని నేర్పించడంతో మిగతా సబ్జెక్టుల బోధనకు ఎలాంటి ఆటంకం ఉండదు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోంది. రోజువారీగా పాఠ్యాంశాల బోధనకు ఆటంకం లేకుండా ఉపాధ్యాయులు సమిష్టి బాధ్యత వహించి ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేయనున్నారు. మండల, జిల్లాస్థాయిలోని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ప్రణాళికతో విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు అవకాశాలున్నాయి. త్రీఆర్స్‌పై ఇప్పటికే కాంప్లెక్స్ హెచ్‌ఎం, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శిక్షణనిచ్చారు. ప్రతి పది రోజులకోసారి విద్యార్థులకు త్రీఆర్స్‌పై పరీక్ష నిర్వహించి వాటి సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పాఠశాలల వారికి ఎంఈవోల ద్వారా డీఈవోకు నివేదిక ఇవ్వనున్నారు.

పకడ్బందీగా త్రీఆర్స్ అమలు

జిల్లాలో త్రీఆర్స్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టాం. దీనికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పూర్తి బాధ్యత తీసుకోవాలి. ఇప్పటికే ఉపాధ్యాయులకు శిక్షణ నిచ్చాం. 60 రోజుల ప్రణాళిక అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- విజయకుమారి, జిల్లా విద్యాశాఖాధికారి



పరిహారం కోసం తిరిగి తిరిగి

బలవన్మరణం

రైతును బలిగొన్న భూ పరిహారం

కలెక్టరేట్ సాక్షిగా ఆత్మహత్యాయత్నం

ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి

చలపతిరావు భూమిని స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం

పరిహారం ఇవ్వకుండా నిర్లక్ష్యం

అధికారులకు విన్నవించినా చర్యలు శూన్యం

మానసిక క్షోభతోనే ఆత్మహత్య



రోదిస్తున్న చలపతిరావు కుటుంబీకులు

సంగారెడ్డి రూరల్: అధికారులు స్వాధీనం చేసుకున్న భూమికి పరిహారం ఇవ్వలేదని ఓ రైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. సంగారెడ్డి మండలంలోని ఫసల్‌వాది గ్రామానికి చెందిన రైతు వెంకట చలపతిరావు పురుగు మందు తాగి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా వాణికి హాజరయ్యాడు. తనకు ఎన్నో ఏళ్లుగా పరిహారం ఇవ్వనందుకు విషం తాగినట్టు కలెక్టర్‌కు వివరించడంతో హుటాహుటిన పెద్దాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందాడు.

సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామానికి చెందిన వెంకట చలపతిరావు తల్లిదండ్రులకు 1956లో గ్రామ శివారులోని సర్వే నంబరు 599-15లో ఐదెకరాల భూమిని అప్పటి ప్రభుత్వం ఇచ్చింది. వీరికి 1973లో పట్టా ఇచ్చారు. అప్పటి నుంచి ఆ భూమిని సాగు చేస్తున్నారు. తండ్రి మృతితో తల్లి శారదాబాయి పేరున అప్పట్లో ఇందిరా అవాస యోజన పథకంలో చిన్న ఇళ్లు నిర్మించుకున్నారు. వ్యవసాయంలో నష్టం రావడంతో చలపతిరావు చిరువ్యాపారిగా మారాడు. ఇదిలా ఉంటే 1994-95 సంవత్సరంలో వారి భూమిని స్థానిక నాయకులు కబ్జా చేశారు. అప్పటి నుంచి వారు ఆ భూమి కోసం పోరాడుతున్నారు. అయితే 2014 డిసెంబరు 12న పంచాయతీ వనరుల కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో వారిలో ఆందోళన తీవ్రమయింది. తమకు భూమి అయినా వదిలేయండి లేదంటే పరిహారమైనా ఇప్పించాలని కలెక్టర్, ఆర్డీవోలను పలుమార్లు విన్నవించుకున్నారు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే విషయమై చలపతిరావు కోర్టును ఆశ్రయించాడు. మూడేళ్లు గడుస్తున్నా తనకు న్యాయం జరగకపోవడంతో మనస్తాపానికి గురైన వెంకటచలపతి రావు(40) సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణికి పురుగుల మందు తాగి హాజరయ్యాడు. కలెక్టర్ మాణిక్కరాజ్‌కు తన విషయం వివరించాడు. ముందు ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అతడిని హుటాహుటిన సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ అర్ధరాత్రి మృతి చెందాడు.

దశాబ్దం క్రితం చలపతి అన్న కూడా..

చలపతిరావు అన్న రఘుపతి ఇదే భూమి విషయంలో పరిహారం అందక 2006లో మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్టు తల్లి శారదాబాయి తెలిపారు. భూమిని నమ్ముకుని న్యాయం జరగక ఒకే కుటుంబంలో ఇద్దరు కొడుకులు చనిపోవడంతో ఆ తల్లి రోదన పలువురిని కంటతడి పెట్టించింది. చలపతిరావు మృతి చెందినట్టు తెలుసుకున్న చిన్నారి కూతురు కన్నీరుమున్నీరయింది. సోమవారం 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో వచ్చిన తన తండ్రి ఫొటోను నాయనమ్మకు చూపుతూ బోరున విలపించింది.

బాధిత కుటుంబానికి రూ.5కోట్లు ఇవ్వాలి

చలపతి రావు ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. రైతు ఆత్మహత్య విషయం తెలుసుకున్న ఆయన పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీలో చలపతి మృతదేహాన్ని పరిశీలించారు. బాధిత కటుఉంబాన్ని ఓదార్చి మాట్లాడారు. అంతకుముందు మార్చురి గది వద్ద బైఠాయించి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా చేశారు. 40ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమిని పరిహారం చెల్లించకుండా స్వాధీనం చేసుకోవడం దుర్మార్గమన్నారు. ఎలాంటి పరిహారం చెల్లించకుండా రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు 2013 భూ సేకరణ ప్రకారం పరిహారం చెల్లించిన తరువాతే భూములు సేకరించాలని మొట్టికాయలు వేసినా కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతున్నట్టు మండిపడ్డారు. ఆధిత కుటుంబానికి స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఇక్కడి నుంచి కదలమని, మృతదేహంతో కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. మార్చురీ గది వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో డీఎస్పీ తిరుపతన్న, పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేస్తాం

సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురి గదిలో మృతదేహాన్ని పరిశీలించి మృతుడి కుటుంబాన్ని ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

సినిమాలు

పటాన్‌చెరు
ఎస్ఎస్‌వీ — జయ జానకి నాయక
రుక్మిణి — లై

రామచంద్రాపురం
సంగీత — జయ జానకి నాయక
జ్యోతి — ఫిదా

సదాశివపేట
జ్యోతి — లై
మహేశ్వరి — జయ జానకి నాయక

బొల్లారం
జ్యోతి — లై

సంగారెడ్డి
నటరాజ్ — జయ జానకి నాయక
రుక్మిణి — ఫిదా
సితార — లై

జోగిపేట
శ్రీవెంకటేశ్వర — జయ జానకి నాయక

జానపద కళాకారుల భారీ ర్యాలీ

- ఆకట్టుకున్న కళారూపాలు
- సంఘీభావం తెలిపిన కాంగ్రెస్, బీఎస్పీ


దౌల్తాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న జానపద కళాకారులు

హత్నూర: ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్‌లో కళాకారులు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ఈ ర్యాలీలో పాల్గొని తమ కళారూపాలను ప్రదర్శించారు. దౌల్తాబాద్ బస్టాండు నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు దారి పొడవునా పలు నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేశారు. కాగా కళాకారుల ర్యాలీకి ఎంపీపీ మాజీ ఉపాధ్యక్షుడు కొన్యాల వెంకటేశం, బీఎస్పీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి శాంతకుమార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వీఎం.ఎల్లయ్య మాట్లాడుతూ జానపద కళలను ప్రోత్సహిస్తూ కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండల శాఖ అధ్యక్షుడు పి.కృష్ణ, సంఘం బాధ్యులు యాదమ్మ, లక్ష్మి, కుమార్, హైమ్మద్, మల్లేశం, మహేశ్, వేణుగోపాల్, అనురాధ, దుర్గయ్య, యాదగిరిగౌడ్, రవి, సుష్మిత, సువర్ణ, లక్ష్మణ్, జ్ఞానానంద్ తదితరులు పాల్గొన్నారు.

'రాయసముద్రం'ను మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చాలి

- బీజేపీ మహిళా మోర్చా నేత గోదావరిఅంజిరెడ్డి


బతుకమ్మ ఘాట్ వద్ద ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు

రామచంద్రాపురం: పట్టణంలోని రాయసముద్రం చెరువును మిని ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి పర్చాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.గోదావరిఅంజిరెడ్డి డిమాండ్ చేశారు. చెరువు అభివృద్ధికి మంజూరైన నిధులను పక్కదారి మళ్లించారంటూ మంగళవారం బతుకమ్మ ఘాట్ వద్ద బీజేపీ నాయకులతో కలిసి ఆందోళన చేశారు. చెరువు అభివృద్ధికి సత్వర చర్యలు తీసుకోవాలంటూ సర్కిల్-22 డిప్యూటీ కమిషనర్ భోజ్యరాజుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో చెరువు అభివృద్ధికి మంత్రి హరీశ్‌రావు రూ. 3.5 కోట్లు, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ.1.5కోట్లు, వినాయక నిమజ్జన ఘాట్‌కు రూ.96 లక్షలు మంజూరు చేయించినా ఎక్కడా పూర్తిస్థాయిలో పనులు జరిగిన దాఖలాలు లేవన్నారు. చెరువులో గుర్రపు డెక్కను తూతూ మంత్రంగా తొలగించి, బిల్లులు డ్రా చేసుకున్నారని ఆరోపించారు. చెరువును అభివృద్ధి చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని గోదావరి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సీహెచ్ నర్సింహులు, నందారెడ్డి, గీత, అన్నపూర్ణ, రాగం బిక్షపతి, రాములు, మల్లేశం, సరస్వతి, అనూష, పద్మావతి, కుమ్మరి రాజు, మురళీ కృష్ణ, రవికాంత్‌రెడ్డి, శంకర్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌కు క్రీడాకారుల ఎంపిక


క్రీడాకారులను ఎంపిక చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు

పుల్‌కల్: మండలంలోని సింగూరు సాంఘిక సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం స్కూల్ గేమ్స్‌కు క్రీడాకారులను ఎంపిక చేశారు. జిల్లా స్థాయిలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో జరిగే క్రీడల్లో వీరు పాల్గొననున్నారు. మండల స్థాయి స్కూల్ గేమ్స్‌లో అండర్ 17, అండర్ 14 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో వాలీబాల్ క్రీడలకు బాలబాలికలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సంగప్ప, వ్యాయామ ఉపాధ్యాయులు మశ్చేందర్, అమృత్, రాజు, నాగాగౌడ్, బద్రప్ప, నగేశ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన బాలబాలికలకు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమణయ్య, పుల్కల్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం జాకీర్‌హుస్సేన్ పలు సూచనలు చేశారు.

ఘనంగా వెంకటరామారెడ్డి జయంతి

గుమ్మడిదల: రాజబహదూర్ కొత్వాల్ వెంకటరామారెడ్డి జయంతిని గుమ్మడిదలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు రెడ్డిగారి బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ ఇందెల సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు సంఘం భవనంలో వెంకటరామారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మానవత్వం, అందరి సమానత్వం, వెనుకబడిన రెడ్డి కులాలకు వెంకటరామారెడ్డి ఎంతో చేయూతనందించారన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.


వెంకటరామారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

గ్రామీణ క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం : ఎంఈవో


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సర్పంచ్ వీణ

హత్నూర: గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని ఎంఈవో వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని బోర్పట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను సర్పంచ్ వీణావిజయభాస్కర్‌రెడ్డితో కలిసి ఎంఈవో ప్రారంభించి మాట్లాడారు. ఎంతో మంది విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం ఉన్నప్పటికీ ప్రోత్సాహం లేక వెనుకబాటుకు గురవుతున్నారని, వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడలకు పంపాలన్న సంకల్పంతో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విఠల్, పంచాయతీ వార్డు సభ్యులు బాలాజీ, సత్యనారాయణ, పెంటమ్మ, వీరమణి, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆఫీస్, ఆయా పాఠశాలల పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

'సమాజ సేవకు లయన్స్ క్లబ్ తోడ్పాటు'

గుమ్మడిదల: సమాజ సేవకు గుమ్మడిదల లయన్స్‌క్లబ్ సహకారం అందిస్తుందని ఆ క్లబ్ అధ్యక్షుడు తులసీదాస్ అన్నారు. మంగళవారం జిన్నారం మండలం చెట్లపోతారం, వావిలాలలో జరిగిన రుబెల్లా టీకా కార్యక్రమాన్ని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తులసీదాస్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలకు లయన్స్‌క్లబ్ సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వావిలాల సర్పంచ్ రవీందర్, లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు పులిగిల్లా ప్రకాశంచారి, సద్ది విజయభాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సీహెచ్.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి టీకా వేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

ఢిల్లీకెళ్లిన సర్పంచుల ఐక్య వేదిక

పుల్‌కల్: గ్రామ పంచాయతీలకు అధికారాలను బదాలయించాలని కోరుతూ సర్పంచుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అందోల్ క్రిష్ణ అధ్వర్యంలో సర్పంచుల బృందం ఢిల్లీ వెళ్లింది. ఈ బృందం సభ్యులు మంగళవారం న్యూ ఢిల్లీలోని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో డైరెక్టర్ టి.మనోజ్‌కుమార్‌ను కలిసి వినతి ప్రతాన్ని అందజేశారు. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం పంచాయతీలకు 29 అధికారాలను బదాలాయించాల్సి ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని, అధికారాలు లేకపోవడంతో సర్పంచులు ఉత్సవ విగ్రహాలుగా మారారని విచారం వ్యక్తం చేశారు. 13, 14వ ఆర్థిక సంఘంనిధులను రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా మళ్లిస్తోందని ఆ వినతి ప్రతంలో పేర్కొన్నారు.


మనోజ్‌కుమార్‌కు వినతిపత్రాన్నిస్తున్న అందోలు క్రిష్ణ

ప్రశాంతంగా నవరాత్రులు నిర్వహించాలి

- సీఐ వెంకటేశ్

గుమ్మడిదల: ప్రశాంతంగా వినాయక ఉత్సవాలు నిర్వహించాలని సీఐ వెంకటేశ్ అన్నారు. మంగళవారం జిన్నారం పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక ఉత్సవాల్లో ఎలాంటి సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. డీజే, ఇతర అనుమతులు పోలీసుల నుంచి తప్పనిసరిగా తీసుకోవాలని, లేనియెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు పీఆర్టీయూ మండల ఎన్నికలు

పుల్‌కల్: పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్ ఎన్నికలను బుధవారం నిర్వహించనున్నట్లు మండల పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు గంధం మల్లికార్జున్, జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాయంత్రం 4 గంటలకు ఎన్నికలు జరుగుతాయ వారు పేర్కొన్నారు. రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు. ఈ ఎన్నికల్లో రెండేళ్ల కాల వ్యవధికి గాను నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

రైతులకు ఫ్యాన్ల పంపిణి


రైతులకు ఫ్యాన్లను అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

వట్‌పల్లి: మండలంలోని తిరుమల ఫెర్టిలైజర్ యాజమాన్యం ఎరువులను కొనుగోలు చేసిన రైతులకు మంగళవారం ఫ్యాన్లను అందజేశారు. ఫెర్టిలైజర్ యాజమాని శ్రీనివాస్‌రెడ్డి వివరాలు తెలుపుతూ గత ఏడాది ఎరువులు కొనుగోలు చేసిన వారిలో లక్కీ డ్రా తీయగా 14 మందిని ఎంపిక చేసి, ఫ్యాన్ల పంపిణీ చేశామన్నారు. ఈ ఏడాది కూడా స్కీంలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో లింగారెడ్డి, దశరథ్, పాల్గొన్నారు.

'మర్వెల్లి'లో రెవెన్యూ సర్వే


రైతుల వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

వట్‌పల్లి: మండల పరిధిలోని మర్వెల్లి గ్రామంలో మంగళవారం సీనియర్ అసిస్టెంట్ అనిల్‌కుమార్ సర్వే నిర్వహించారు. రైతులకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకం, రికార్డులను పరిశీలించారు. రికార్డుల్లోని తప్పొప్పులను సరిదిద్దుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోతోపాటు రైతులు పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి'

వట్‌పల్లి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని వట్‌పల్లి మండల ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. మంగళవారం వట్‌వల్లిలో టీఎస్‌సీపీఎస్ ఈఏ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. సెప్టెంబరు 1న విద్రోహ దినంగా పాటించాలన్నారు. టీజీహెచ్ఎంఏ జిల్లా కార్యదర్శి బాలయ్య, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి నాజర్‌పటేల్, భాస్కర్ దేశ్, శంకర్, పంచాయతీ సెక్రటరీ రాజలింగం, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

❖ ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి
◆ ప్రకటనలు ఇచ్చేందుకు.. 9951609964
◆ దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 9885343119
◆ మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985411354

తాగునీటి ట్యాంకుల వద్ద అపరిశుభ్రత

- చెర్యాలలో ట్యాంకుల పరిస్థితి అధ్వానం
- తండాలో వంద మందికి ఒక్కటే ట్యాంకు
- అంటురోగాల బారిన ప్రజలు




చెర్యాలలో నాచు పట్టిన ట్యాంకు నుంచి నీటిని తీసుకెళ్తున్న మహిళ, తండాలో ట్యాంకు పైపులైన్‌ను పక్కనే మురుగుకాలువను చూపుతున్న యువకులు

కంది: ప్రజలకు తాగునీరందించే ట్యాంకుల పరిస్థితి అధ్వానంగా మారింది. వర్షాకాలంలో తాగునీటి సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన పంచాయతీ అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ పరోక్షంగా వారిని రోగాలబారిన పడేస్తున్నారనే విమర్శలు లేకపోలేవు. ముఖ్యంగా మండలంలోని చెర్యాల, చెర్యాల తండాల పరిధిలో నివసించే ప్రజలకు ఇది శాపంగా మారింది. స్థానికుల దాహార్తి తీర్చేందుకు గ్రామంలో మూడు తాగునీటి ట్యాంకులున్నాయి. వాటి చుట్టూ, లోపల వైపున నాచు పేరుకుపోయి స్పష్టంగా కనిపిస్తున్నా ఎవరూ పట్టించుకోరు. వారానికి ఒకసారి కూడా శుభ్రం చేసిన దాఖలాలు లేవు. ఇక్కడ కరెంట్ సరఫరా కూడా సక్రమంగా ఉండదు. ఎప్పుడూ లోఓల్టేజీ సమస్యతో నీటి సరఫరాలో సమస్యలు ఎదురవుతున్నాయి. చెర్యాల తండా విషయానికొస్తే ఇక్కడ 30 ఇళ్లు, 100 మంది జనాభా ఉన్నారు. ఈ 30 ఇళ్లకు తాగునీటి పైపులైన్లు లేకపోవడంతో ఉన్న ఒక్క ట్యాంకు నుంచే తాగునీరు తెచ్చుకోవాలి. ఆ ట్యాంకు కూడా మురుగుకాలువ పైపులైన్ పక్కనే ఉండడంతో మరిన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీంతో చెర్యాల గ్రామం, తండాల్లో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ట్యాంకులను శుభ్రపర్చాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పెడచెవిన పెడుతున్నారు. ట్యాంకుల వద్ద అపరిశుభ్రతపై వెంటనే స్పందించి ట్యాంకులను శుభ్రపరిచి, సురక్షితమైన తాగునీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంద్రకరణ్‌లో డ్వాక్రా భవన నిర్మాణం

- రూ.10లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు
- మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేకు నాయకుల కృతజ్ఞతలు

కంది: మండలంలోని ఇంద్రకరణ్ గ్రామంలో డ్వాక్రా భవన నిర్మాణానికి ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రత్యేక అభివృద్ధి నిధుల సంక్షేమం ద్వారా భవన నిర్మాణానికి రూ.10లక్షల మంజూరయ్యాయి. సబ్‌స్టేషన్ నిర్మాణంలో భాగంగా భారీనీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఇటీవల ఇంద్రకరణ్‌లో పర్యటించిన సమయంలో మహిళలు డ్వాక్రా భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరిన విషయం తెలిసిందే. వెంటనే ఆ సభలోనే మంత్రి రూ.10లక్షలు మంజూరు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. మహిళలకిచ్చిన హామీ మేరకు డ్వాక్రా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పిస్తూ అదనపు ట్రిప్పులు కల్పించారు. దీంతో మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పట్లోళ్ల నరిహరిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ పుర్ర నారాయణయాదవ్, గ్రామ సర్పంచ్ ఎం.వేణువర్ధన్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు కె.విష్ణువర్ధన్‌రెడ్డి, బి.మల్లేశ్‌యాదవ్, సీహెచ్ చంద్రయ్య, మోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద మౌనదీక్ష



మౌనదీక్ష చేస్తున్న బీరయ్యయాదవ్, ఓయూ విద్యార్థులు

సంగారెడ్డి అర్బన్: ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద జిల్లా టీజేఏసీ నాయకులు మంగళవారం మౌనదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బీరయ్యయాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు సీఎం కేసీఆర్‌కు బుద్ధిని ప్రసాదించాలని మహాత్మాగాంధీ సమాధి వద్ద మౌనదీక్ష చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నాయకులు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు సన్మానం

సంగారెడ్డి అర్బన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డిలో మంగళవారం ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఫొటోగ్రాఫర్లు ఎం.సత్యనారాయణ, సీనియర్ ఫొటోగ్రాఫర్ హర్ష శివకుమార్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కె.జగన్ మాట్లాడుతూ జిల్లాకు మూడు రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ అవార్డులు రావడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారుడు ప్రభాకర్, సురేందర్‌గౌడ్, శివకుమార్, అప్పు, కాశీం, శ్రీనివాస్, మహేశ్, సంతోష్, నాగన్న, అజయ్ పాల్గొన్నారు.

ఈయూ వద్దు టీఎంయూ ముద్దు

- ఆర్టీసీ సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



ఎమ్మెల్యే ప్రభాకర్, అశ్వత్థామరెడ్డి, మురళీయాదవ్‌ను గజపూల మాలతో సన్మానిస్తున్న కార్మికులు

సంగారెడ్డి రూరల్: ఈయూ వద్దు టీఎంయూ ముద్దు అనే పంథాలోనే ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్మికులు పెద్దసంఖ్యలో తెలంగాణ మజ్దూర్ యూనియన్‌లో చేరి ఆర్టీసీ కార్మికులంతా ఒకే గొడుగు కిందవారమేనని రుజువుచేశారని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఈయూ యూనియన్ నాయకులు ఏడు డిపోల నుంచి సుమారు 400 మంది టీఎంయూలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సంక్షేమానికి సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారన్నారు. టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి మాట్లాడుతూ ఏఐటీయూసీ నాయకులు టీఎంయూలో పెద్ద సంఖ్యలో చేరడంతో టీఎంయూకి కొండంత బలం చేకూరిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే, మురళీయాదవ్, అశ్వత్థామరెడ్డిలను కార్మికులు గజపూల మాలతో సన్మానించారు. టీఎంయూ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు థామస్‌రెడ్డి, నాయకులు కృష్ణమూర్తి, రాజలింగం, కెవిఎస్ రెడ్డి, మల్లారెడ్డి, యాదయ్య, వీరయ్య, నర్సింలు, ఆంజనేయులు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

దళిత మోర్చా

జిల్లా ఉపాధ్యక్షుడిగా రవీందర్

సంగారెడ్డి అర్బన్: బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా మన్నె రవీందర్‌ను నియమిస్తూ మంగళవారం జిల్లా అధ్యక్షుడు కసిని వాసు నియామక పత్రాన్ని అందజేశారు. రవీందర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, నాయకులు విష్ణువర్ధన్, శ్రీపతిరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

'కస్తూర్బా'ను సందర్శించిన ఎంపీపీ

కొండాపూర్: కొండాపూర్‌లోని కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థినుల అవస్థలను 'ఆంధ్రజ్యోతి'లో మంగళవారం 'కస్తూర్బాలో మౌళిక వసతుల కరువు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి ప్రజాప్రతినిధులు స్పందించారు. మంగళవారం ఎంపీపీ విఠల్ స్థానిక సర్పంచ్ రుక్మొద్దీన్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి సభ్యుడు నాగయ్య తదితరులు కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించారు. అక్కడ విద్యార్థినుల ఇబ్బందులను తెలుసుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడి వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

'నాణ్యమైన విద్యనందించాలి'

కొండాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎంపీపీ విఠల్ అన్నారు. మంగళవారం తొగర్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. సర్పంచ్ మంజుల, ఎంఈవో బీంసింగ్, ఏఎంసీ చైర్మన్ మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో తరగతులకు పూర్తి సమయం కేటాయించాలి

- డీఈవోకు ఏబీవీపీ నాయకుల వినతి



డీఈవోకు వినతిపత్రాన్నిస్తున్న ఏబీవీపీ నాయకులు

సంగారెడ్డి అర్బన్: న్యాల్‌కల్ మండలం హద్నూర ప్రభుత్వ పాఠశాల తరగతులకు పూర్తి సమయం కేటాయించాలని కోరుతూ మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో డీఈవో విజయకుమారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆనందీశ్వర్ మాట్లాడుతూ గతంలో హద్నూర గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో పాఠశాలలోనే నిర్వహించడంతో మధ్యాహ్నం వరకు పాఠశాల తరగతులను ముగించేవారన్నారు. అయితే ఇటీవల కళాశాల భవనం ప్రారంభమైనందున మధ్యాహ్నం వరకు కాకుండా సాయంత్రం 4 గంటల వరకు పాఠశాల తరగతులను నిర్వహించాలని డీఈవోకు ఇచ్చిన వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులు వేళలు పాటించడం లేదని, తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆనందీశ్వర్ వెంట నాయకులు, సంగమేశ్వర్, మహేశ్ తదితరులున్నారు.

సైన్స్ ఉపాధ్యాయులకు అవగాహన

సంగారెడ్డి అర్బన్: జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌ను పురస్కరించుకుని మంగళవారం సంగారెడ్డిలోని గాంధీ సెంచరీ పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. జిల్లా సైన్స్ అధికారి విజయ్‌కుమార్ మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధికి విజ్ఞానశాస్త్రం, సాంకేతికత, నూతన ఆవిష్కరణలు, దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం జిల్లా నోడల్ అధికారి లింబాజీ, జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ అనిల్‌కుమార్, రిసోర్స్‌పర్సన్లు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ అవగాహన సదస్సుకు ఉదయం ప్రభుత్వ ఉపాధ్యాయులు, మధ్యాహ్నం ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

మీజిల్స్, రుబెల్లా బెలూన్ ఆవిష్కరణ

సంగారెడ్డి అర్బన్: మీజిల్స్, రుబెల్లా నివారణ టీకాలపై ప్రజల్లో అవగాహన కోసం మంగళవారం సంగారెడ్డిలోని గోకుల్ ఆస్పత్రి వద్ద లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆదర్శ రూపొందించిన టీకా హాటెర్ బెలూన్‌ను డీఎంహెచ్‌వో డాక్టర్ రామోజీరాంరాథోడ్ ఆవిష్కరించి మాట్లాడారు. సెప్టెంబరు 25వ తేదీ వరకు ఈ టీకా పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. జిల్లాలో 4,25,000 మంది పిల్లలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆదర్శ అధ్యక్షుడు డాక్టర్ జె.శ్రీహరి, మాజీ అధ్యక్షుడు రామప్ప, ఆర్బీఎస్‌కే కోఆర్డినేటర్ శశాంక్, ఎంసీహెచ్ అధికారి గాయత్రీదేవి, డీపీవో సరళ, పీవోడీటీ హిరణ్మయి పాల్గొన్నారు.



బెలూన్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో రామోజీరాంరాథోడ్

'ప్రశాంతంగా గణేశ్ నవరాత్రులు నిర్వహించాలి'

కొండాపూర్: మండల పరిధిలోని గ్రామాల్లో ప్రశాంతంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని సీఐ రఘు సూచించారు. యువతకు కొండాపూర్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం శాంతిసమావేశాన్ని నిర్వహించారు. మండలంలో ఏర్పాటు చేయనున్న వినాయక ఉత్సవ కమిటీలకు సీఐ రఘు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండపాల వద్ద డీజే సౌండ్ ఏర్పాటు చేయరాదన్నారు. తప్పనిసరిగా తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని ఆయా గ్రామాల సర్పంచులకు, ఎంపీటీసీలకు, ఉత్సవ కమిటీలకు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ విఠల్, ఎస్ఐ బాలస్వామి, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



శాంతి సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రఘు

ఆంధ్రజ్యోతి
8
నారాయణఖేడ్
సంగారెడ్డి • బుధవారం 23 ఆగస్టు 2017
నారాయణఖేడ్ । మనూరు । కంగ్టి । కల్హేర్ । సిర్గాపూర్ । నాగల్‌గిద్ద

❖ ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి
◆ ప్రకటనలు ఇచ్చేందుకు.. 9493229939, 9703018478
◆ దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 8978271844
◆ మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985411092

నారాయణఖేడ్ సినిమాలు

షెట్కార్‌సువర్ణ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు.. నేనే మంత్రి
పెద్దశంకరంపేట	
లక్ష్మి	జయ జానకి నాయక

ఆర్నెళ్లకే సీసీ రోడ్డుకు పగుళ్లు



దేవునిపల్లికి నిర్మించిన నూతన సీసీ రహదారిపై ఏర్పడిన పగులు

- కరువైన అధికారుల పర్యవేక్షణ కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం
- ప్రభుత్వ నిధుల దుర్వినియోగం
- పరిశీలనకే పరిమితమైన క్వాలిటీ కంట్రోల్ వ్యవస్థ

కల్హేర్: గ్రామీణ ప్రాంతాలకు రహదారుల నిర్మించి ఆయా గ్రామాల ప్రజలకు రవాణా ఇబ్బందులు తొలగించడానికి ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు మంజూరు చేస్తుంటే కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై పనులు సక్రమంగా నిర్వహించకుండా నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. కొన్ని మాసాల క్రితం వినియోగంలోకి వచ్చిన మండల పరిధిలోని మాసాన్‌పల్లి - దేవునిపల్లి మీదుగా జాతీయ రహదారి వరకు నిర్మించిన బీటీ రహదారి అధ్వానంగా మారింది. అసలే నూతనంగా నిర్మిస్తున్న రహదారి దానికి అవసరమగు చర్యలు చేపట్టకుండానే ఆదరా బాదరాగా బీటీ రహదారి నిర్మించి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్ ఆదిలోనే బీటీ రహదారి, సీసీ రహదారి అధ్వాన స్థితికి చేరుకుంది. కంస్ట్రక్షన్ రూరల్ రోడ్స్ (సీఆర్ఆర్) పథకం రూ.2.20 కోట్లతో సాయి కృష్ణ కంస్ట్రక్షన్ నిర్మించిన 4 కిలో మీటర్ల రహదారిలో తుంగ కుంట కట్టపై వేసిన బీటీ రహదారి పూర్తిగా చెడి పోయింది. భారీ వర్షాలు కురిస్తే మాత్రం మరింత అధ్వానంగా మారుతుందని దేవునిపల్లి గ్రామస్థులు వాపోతున్నారు. తుంగకుంట అలుగుపై నిర్మించిన సీసీ రహదారి నిర్మించిన 15 రోజులకే బీటలు వారగా దానికి డాంబర్ పూసి కప్పిపుచ్చడానికి ప్రయత్నాలు చేసినా బెడిసికొట్టింది. ఆ రహదారి గొయ్యి మాదిరిగా తలపిస్తుండటం గమనార్హం. ఈ రహదారి నిర్మాణ సమయంలో అధికారులు సక్రమంగా పర్యవేక్షణ చేయక పోవడం కాంట్రాక్టర్ ఏది చెబితే అదే వినడంతో ఈ దేవుని పల్లి రహదారికి ఈ దుస్థితి దాపురించిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పోరాడి సాధించుకున్న తమ గ్రామ రహదారి నాసిరకంగా నిర్మించడంతో ఇబ్బందులు కలుగుతున్నాయని దేవుని పల్లి గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వాలిటి కంట్రోల్ ఈఈ పరిశీలించినా పట్టని నాణ్యత...

ఈ రహదారి పూర్తి అయిన అనంతరం పంచాయతీ రాజ్ క్వాలిటీ కంట్రోల్ ఈఈ పరిశీలించారు. ఆయన కేవలం వాహనంలో నుంచే రహదారిని పరిశీలించి వెళ్లడంపై నాణ్యత పరిశీలన ఎంత వరకు గమనించారో అర్థమౌతుంది. ఒకటి నుంచి అయిదు శాతం పర్సెంటేజీలు తీసుకొని పనులు సక్రమంగానే ఉన్నట్లు నివేదిక ఇస్తున్నారు. దేవునిపల్లి రహదారి నిర్వహణ అయిదు సంవత్సరాల వరకు కాంట్రాక్టర్‌దే ఉన్నందున చెడి పోయిన రహదారిని తిరిగి నిర్మించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

ఏఈ వివరణ

ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ మధుసూదన్‌రెడ్డిని వివరణ కోరగా పనుల నిర్వహణ సమయంలో సక్రమంగానే వ్యవహరించామని నేల స్వభావం మూలంగా రహదారికి బీటలు వారినట్లు చెప్పారు. అయిదేళ్ల వరకు కాంట్రాక్టర్‌దే బాధ్యత ఉండడంతో మరమ్మతులు చేయిస్తామని ఆయన తెలిపారు.

రైతు బజార్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రైతు బజార్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: ఎన్నోరోజులుగా ఎదురు చూస్తున్న ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రైతు బజార్‌ను మంగళవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పరిశీలించారు. నారాయణఖేడ్ పట్టణంలో కొన్ని సంవత్సరాలుగా రైతు బజార్ లేక రోడ్లపై కూరగాయలు విక్రయించడంతో అటు వ్యాపారులు, ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రశాంతమైన వాతావరణంలో రైతుబజార్‌ను ఏర్పాటు చేశామని ఇది అందరికి అందుబాటులో ఉంటుందన్నారు. త్వరలో రైతుబజార్‌ను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట గంగాపూర్ సర్పంచ్ నారాయణ, నాయకులు పార్‌శెట్టి సంగప్ప, సిద్దు ఉన్నారు.

'నూతన జిల్లాల వారీగానే ఉద్యోగాలు భర్తీ చేయాలి '

నారాయణఖేడ్: నూతన జిల్లాల వారిగానే ఉద్యోగాలను భర్తీ చేయాలని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అశోక్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఉమ్మడి జిల్లాలవారిగానే ఉద్యోగాలు భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. కాగా డీఎస్సీ ఉద్యోగాలు కూడా నూతన జిల్లాల వారిగానే నియామకాలు చేపట్టాలన్నారు. లేని ఎడల తాము ఉద్యమాలకు కూడా వెనుకాడబోమన్నారు. కార్యక్రమంలో మాణిక్‌రెడ్డి, విఠల్, రామక్రిష్ణ, నర్సింహారెడ్డి, రాకేశ్ ఉన్నారు.

'పిల్లలందరికీ టీకాలు తప్పనిసరి'

మనూరు: తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ మిజిల్స్ రూబెల్లా టీకాలను తప్పని సరిగా వేయించాలని ఎంపీటీసీ రాములు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బోరంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈ టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్న పిల్లలకు ఈ టీకాలను వేయించాలని, విద్యావంతులు అవగాహన కల్పించి గ్రామాల్లో ప్రతి ఒక్కరికి తెలపాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి: ఎస్ఐ సందీప్

నాగల్‌గిద్ద: ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని నాగల్‌గిద్ద ఎస్ఐ అన్నారు. మంగళవారం నాగల్‌గిద్ద పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మండల శాంతి సంఘం సమావేశంలో మాట్లాడారు. వినాయక చవితి, బక్రీద్ పండుగలను శాంతి యుతంగా జరుపుకోవాలన్నారు. వినాయక చవితి సందర్భంగా మంటపాలు ఏర్పాటు చేసేవారు ముందస్తు అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. విద్యుత్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

'వ్యాపారులు ట్రాఫిక్‌కు ఇబ్బందులు కల్గించొద్దు'

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణంలో వ్యాపారులు రోడ్లపై సామగ్రి పెట్టి విక్రయిస్తూ ట్రాఫిక్‌కు ఇబ్బందులు కల్గించకూడదని స్థానిక ఎస్ఐ నరేందర్ అన్నారు. మంగళవారం రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌక్‌ల వద్ద కొందరు వ్యాపారులు తమ దుకాణాల ఎదుట సామగ్రిని పెట్టి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించడంతో ఆ సామగ్రిని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ దుకాణాల ఎదుట సామగ్రి పెట్టి ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు.

వర్షంతో జోరందుకున్న వ్యవసాయ పనులు

సిర్గాపూర్: నెలరోజుల అనంతరం వరుణుడు కరుణించడంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీబిజీగా మారారు. నెలరోజులుగా వర్షం జాడలేక అన్నదాతలు దిగులు చెందారు. ఖరీఫ్ పంటలు సోయా, పత్తి, ఎండుముఖం పట్టాయి. గత 3 రోజులుగా వర్షం కురిసి తెరిపివ్వగానే రైతులు తమ పంటలకు ఎరువులు, కలుపు మందులు వేయడం, పెసర, పంటను తీయడంలో నిమగ్నమయ్యారు.

ఖేడ్‌లో ముమ్మరంగా పారిశుధ్య పనులు

- పనులను పర్యవేక్షించిన ఇన్‌చార్జి సర్పంచ్ నజీబ్

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణంలో మంగళవారం ముమ్మరంగా పారిశుధ్య పనులు మరియు తాగు నీటి పథకాల పైప్‌లైన్ల మరమ్మతులను చేయించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వీధుల్లో పేరుకు పోయిన మురుగు కాలువలను శుభ్రం చేశారు. కాగా స్థానిక ఇన్‌చార్జి సర్పంచ్ నజీబ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వీధుల్లో పారిశుధ్యం పేరుకు పోయిందని తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించామన్నారు. ముఖ్యంగా పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటుపై దృష్టి పెట్టామన్నారు.



ఖేడ్‌లో రోడ్డు పక్కన ఉన్న మురుగును తొలగిస్తున్న సిబ్బంది

ఏడో రోజుకు చేరిన డాక్ సేవకుల సమ్మె



ఒంటికాలుపై నిరసన తెలుపుతున్న డాక్ సేవకులు

నారాయణఖేడ్: అఖిల భారత డాక్ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డాక్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శిరోమణి మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న ఎవ్వరూ తమ వైపు చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా పింఛన్ సదుపాయం కల్పించడంతో పాటు ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలన్నారు. అంతే కాకుండా జీడీఎస్‌లకు సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలన్నారు. కమలేశ్ చంద్రకమిటీ సిపార్సులను కూడా వెంటనే అమలు చేయాలన్నారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరించాలన్నారు. కాగా ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. డాక్ ఉద్యోగుల సమ్మెలో నాగయ్య, అశోక్, హన్మారెడ్డి, దత్తాత్రి, పాండురంగం, గంగారాం, అశోక్, మాణిక్యప్ప, హరిసింగ్, విజయ్‌కుమార్, మశ్చేందర్ పాల్గొన్నారు. డాక్ సేవకులు ఆరు రోజులుగా సమ్మె చేస్తుండడంతో గ్రామాల్లో వృద్ధులకు ఆసరా పింఛన్లు అందక ఇబ్బందులకు గురవుతున్నారు.

'ఆన్‌లైన్ పొరపాట్ల సవరణకు మార్డిలో ఇంటింటి సర్వే'

కల్హేర్: ఆన్‌లైన్‌లో భూముల వివరాలు పొందుపరుచు సమయంలో జరిగిన చిన్న, చిన్న పొరపాట్లను సవవరించేందుకు గ్రామాల్లో ఇంటింటి సర్వే చేసి పట్టా పాసుపుస్తకాలను పరిశీలిస్తున్నట్లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎండి ఖాలేద్ తెలిపాడు. మంగళవారం మండల పరిధిలోని మార్డి గ్రామంలో ఇంటింటికీ తిరిగి రైతుల వద్ద ఉన్న పాసు పుస్తకాలను పరిశీలించి ఆన్‌లైన్‌లో ఉన్న వివరాలకు పుస్తకంలోని వివరాలను పరిశీలించారు. ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సవరించి ఆన్‌లైన్‌లో మార్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వోలు, స్థానిక టీఆర్ఎస్ నాయకులు రాంసింగ్, జనార్దన్, కిష్టారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

మట్టి వినాయకుల తయారీపై విద్యార్థులకు అవగాహన

కల్హేర్: మట్టి వినాయకులను ప్రతి ఒక్కరూ ఉపయోగించి పూజలు చేయాలని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలని కల్హేర్ జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. పర్యావరణానికి హాని కలిగించే పీవోపీ వినాయకులను వాడరాదని, మట్టి వినాయకులను విద్యార్థులే తయారు చేసి గృహాల్లో ప్రతిష్ఠించాలని వారు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం. నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు వడ్ల రాజయ్య, మోహన్, తారాబాయి పాల్గొన్నారు.

'మట్టి గణపతులనే పూజించండి'

కంగ్టి: మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జాగృతి మండల కన్వీనర్ జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని తడ్కల్‌లో ఉన్నత పాఠశాలలో మట్టి గణపతుల విగ్రహాలపై అవగాహన కల్పించారు. పలువురికి మట్టితో తయారు చేసిన గణపతులను అందజేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన గణపతి విగ్రహాలను వినియోగించడంతో ప్రయోజనం ఉండదన్నారు. అన్ని చోట్లా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలన్నారు. కార్యక్రమంలో పండరి, రమేశ్, శ్రీకాంత్, దిలీప్, శివాజీ, రాజు, సునీల్, నవీన్, దత్తు పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో

సిర్గాపూర్: మట్టి గణపతులను పూజించి వాతావరణ కాలుష్యాన్ని నివారిద్దామని యూత్ ఫర్ సేవా సభ్యులు తెలిపారు. మండల పరిధిలోని కడ్పల్ పాఠశాలలో యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థి నర్సింలు మట్టి గణపతులను తయారు చేసి తోటి విద్యార్థులకు చూపించాడు. అలాగే ప్రతి ఒక్కరూ మట్టి గణపతినే పూజించి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పరమేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

❖ ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి

◆ ప్రకటనలు ఇచ్చేందుకు.. 9951609964

◆ దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 9491564929

◆ మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985411089

జహీరాబాద్ సినిమాలు

మోహన్	ఫిదా
సినిమ్యాక్స్	నేనే రాజు, నేనే మంత్రి
అనురాగ్	జయ జానకి నాయక



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మండల రేషన్ డీలర్లు

'బయోమెట్రిక్ పని చేయడం లేదు'

కోహీర్: బయోమెట్రిక్ విధానం ద్వారా లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం డీలర్లకు అందజేసిన యంత్రాలు సాంకేతిక లోపాలతో పని చేయడం లేదని మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల రేషన్ డీలర్లు డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్‌కు వినతి పత్రం చేశారు. ఇటీవల బయోమెట్రిక్ ద్వారా లబ్ధిదారులకు బియ్యం అందజేయాలని సరఫరా చేసిన యంత్రాలు పని చేయకపోవడంతో లబ్ధిదారులకు బియ్యం అందజేయలేకపోతున్నామన్నారు. రేషన్ బియ్యం డీలర్ల వద్దకు వచ్చి 15రోజులవుతున్నా ఇప్పటి వరకు లబ్ధిదారులకు అందజేయలేకపోతున్నామన్నారు. దీంతో లబ్ధిదారుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. సాంకేతిక లోపాలు సరి చేసేంత వరకైన డీకేఆర్(కీ రిజిస్టర్) ద్వారా బియ్యం పంపిణీ చేసేందుకు అనుమతివ్వాలన్నారు. కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు జి.అశోక్, డీలర్లు శ్రీనివాస్, అనంతరాం, సద్గుణ, నర్సింహరెడ్డి, మరియమ్మ, ప్రతాప్, ప్రమీల, దానయ్య, ఈశ్వరయ్య, ఆనందం పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న అభిమానులు

జహీరాబాద్: మెగాస్టార్ చిరంజీవి 62వ జన్మదిన వేడుకలను మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని అనురాగ్ థియేటర్‌లో మెగాస్టార్ అసోసియేషన్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మెగాస్టార్ అసోసియేషన్ నాయకులు విఠల్‌గౌడ్, బాబు, శ్రీనివాస్‌రెడ్డి, అనురాగ్, థియేటర్ మేనేజర్ రాజ్‌కుమార్, సాలామాన్‌రాజు, రసూల్ ఖాన్, నాగరాజు, సుధాకర్, విఠల్, చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా ఉత్సవాల ఊరేగింపు

రాయికోడ్: మండల పరిధిలోని సింగితం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వీరభద్రేశ్వర ఆలయంలోని విగ్రహాలను మంగళవారం గ్రామంలోని పురవీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఉదయం అర్చకులు యాగశాల ప్రవేశం, పుణ్యావచనం, మాతృకానంది, దేవతల హవనము, విగ్రహాల ధాన్యాదివాసము, అగ్ని మదనము, అగ్నిస్థాపన, నవగ్రహ హవనము, విగ్రహాల జలాదివాసము, హారతి, తీర్థప్రసాదాల వితరణ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. బాజాభజంత్రీల మధ్య విగ్రహాలను ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బసమ్మమల్లికార్జున్‌పాటిల్, గ్రామస్థులు శంకరయ్యస్వామి, సిద్దారెడ్డి, శశికాంత్‌పాటిల్ పాల్గొన్నారు.

'పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలి'

ఝరాసంగం: 9నెలల నుంచి 15సంవత్సరాలలోపు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించాలని మేదపల్లి గ్రామ సర్పంచ్ నరేశ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మేదపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వైద్య సిబ్బంది వేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలిశెట్టి, గ్రామస్థులు పాల్గొన్నారు.

తృతీయ సంవత్సరం విద్యార్థులకు అవగాహన

జహీరాబాద్‌టౌన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం తృతీయ సంవత్సరం విద్యార్థులకు విద్య, ఉపాధి అవకాశాలపై ఒక్కరోజు కార్యశాల(వర్క్‌షాప్) నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రాజ్ తెలిపారు. అనుభవజ్ఞులైన కళాశాల అధ్యాపకులు రవీ, క్రిష్ణకుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి ఈ కార్యశాలలో రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరిస్తారన్నారు.

తెల్ల బంగారానికి తెగుళ్ల బెడద

• నివారణ కోసం రైతుల పాట్లు



ఓ వ్యవసాయ పొలంలో పత్తిపంటకు మందులను పిచికారి చేస్తున్న రైతు

ఝరాసంగం: వాణిజ్యపరంగా అధిక లాభాలు ఆశించి రైతులు తెల్లబంగారంగా పిలువబడే పత్తి పంటను సాగు చేసి కష్టాలపాలవుతున్నారు. చీడపీడల బెడద ఉధృతమై రైతులను ఆందోళనకు గురిచేస్తుంది. నల్లపేను, తెల్లపేను పత్తిపంటపై సోకి మొక్కల ఎదుగుదలకు అడ్డంకిగా మారుతున్నాయి. ఈ ఖరీఫ్‌లో ఆరంభంలో కురిసిన వర్షాలు ఆ పై లేకపోవడం, మొక్కలు అంతంతమాత్రంగానే ఎదగడం రైతులు పంటలపై పెట్టుకున్న ఆశలపై నీరుచల్లినట్లైయింది. ప్రస్తుతం కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్నప్పటికీ రోజురోజుకు ఉధృతంగా వ్యాప్తి చెందుతున్న నల్లపేను, తెల్లపేను రైతులను మానసికంగా కృంగదీస్తుంది. మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మండల పరిధిలోని చీలపల్లి, కక్కరవాడ, సిద్దాపూర్, నర్సాపూర్, కంబాలపల్లి, గుంతమర్పల్లి, బొప్పన్‌పల్లి, మేదపల్లి, ఈదులపల్లి తదితర గ్రామాల్లోని రైతులు సుమారుగా 12వేల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేస్తున్నారు. పురుగుమందులను వ్యవసాయ అధికారుల సిఫారసులు లేకుండానే ఇబ్బడిముబ్బడిగా మందుల షాపుల్లో కొనుగోలు చేసి పంటలపై పిచికారి చేసిన ఆ మందుల ప్రభావం ఏమాత్రం కనిపించడం లేదు. ఈ పరిస్థితులు మందుల దుకాణాల యజమానులకు అవకాశంగా మారింది. రైతులు దుకాణాలకు వచ్చి పంటలకు సోకిన తెగుళ్ల వివరాలు చెప్పగానే తమకు తోచిన విధంగా రైతులకు పిచికారి మందులను అంటగట్టి అధిక బిల్లులు వసూళ్లు చేస్తున్నారు. ఈ మందులు నగదుకు ఒక ధర, అరువుకు మరో ధర వేస్తు రైతులను దోచుకుంటున్నారు. కొన్ని ఎరువుల దుకాణాల్లో రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లకు విక్రయిస్తున్నారు. పంటలకు సోకే చీడపీడలు, తెగుళ్ల తదితర విషయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగు సూచనలు చేసే వ్యవసాయ శాఖ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కార్యాలయాలకే పరిమితమై రైతుల పంట సాగుపై శ్రద్ధ చూపకపోవడంతో రైతులు తమకు తోచిన విధంగా పంటలకు మందులు పిచికారి చేసి నష్టాల భారినపడుతున్నారు. ఫలితంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితులు నెలకొంటున్నాయి.

ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు



పత్తి పంటకు పిచికారి చేసే మందులను ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లకు ఫర్టిలైజర్ యజమానులు అమ్ముతున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారి ఇష్టానుసారంగా పిచికారి మందులను అంటగడుతున్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాలకు వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వడం లేదు.

-నర్సింలు, రైతు, చీలపల్లి.

ఘనంగా ముగిసిన లక్ష బిల్వార్చన

కోహీర్: మండల పరిధిలోని బడంపేట గ్రామంలో గల శ్రీరాచన్నస్వామి ఆలయంలో మంగళవారం ఘనంగా లక్షబిల్వార్చన కార్యక్రమం ముగిసింది. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని నెలరోజులపాటు ఆలయంలో ప్రతిరోజూ లక్షబిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్షబిల్వార్చన కార్యక్రమానికి కర్ణాటక, మహారాష్ట్రలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్, తాండూర్, రంగారెడ్డి తదితర జిల్లాల నుంచి భక్తులు హాజరయ్యారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో స్వామివారి ఆలయంలో నెల రోజుల పాటు లక్షబిల్వార్చన కార్యక్రమం నిర్వహిస్తారు. అందులో భాగంగానే ప్రస్తుత సంవత్సరం కూడా భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో లక్షబిల్వార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. చివరి రోజైన మంగళవారం ఆయా ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు ఉదయం స్వామివారికి మహానాస్యపూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శివరుద్రప్ప, గ్రామ సర్పంచ్ శంకర్, దయానందపాటిల్, రఘుపతిరెడ్డి, శివానంద్, శ్రీనివాస్‌స్వామి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు



బడంపేటలోని రాచన్నస్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహిస్తున్న భక్తులు

'ఆధ్యాత్మిక చింతనతోనే మనశ్శాంతి'

రాయికోడ్: ఆధ్యాత్మిక చింతనతోనే మనశ్శాంతి లభిస్తుందని చెన్న మల్లికార్జునస్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఇందూర్ గ్రామంలోని అక్క మహాదేవిగుట్ట సమీపంలోని చెన్న మల్లికార్జునస్వామి ఆశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతి మల్లికార్జునస్వామి 41వ జన్మదిన వేడుకలను ఆలయ నిర్వాహకులు చిన్న మల్లప్పస్వామి ఆధ్వర్యంలో జరిగాయి. ఉదయం స్వామివారికి డోలారోహణం, పాదపూజ, తులాభారం, ప్రవచనాలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులకు మించిన దైవం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రజలు సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని దేవుడి కృపకు పాత్రులు కావాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం, తీర్థప్రసాదాల వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ సిద్ధన్నపాటిల్, గ్రామ సర్పంచ్ కంకమ్మమాణిక్యం, ఎస్‌ఐ విశ్వనాథ్, మాజీ ఎంపీటీసీ మహంకాళి, నాయకులు సుభాష్‌పాటిల్, కిష్టయ్య, సంగయ్య, యాదయ్య, రవికుమార్, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

• జహీరాబాద్ డీఎస్పీ నల్లమల రవి

ఝరాసంగం: గణేశ్ ఉత్సవ కమిటీల సభ్యులందరూ శాంతియుతంగా ఉత్సవాలను జరుపుకోవాలని జహీరాబాద్ డీఎస్పీ నల్లమల రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయా గ్రామాల గణేశ్ ఉత్సవ కమిటీల సభ్యులతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు ఆయా గ్రామాలలో యువకులు ఉత్సాహంతో గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించి నిమజ్జనోత్సవాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, ఉత్సవాల విషయంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్య ఏర్పడకుండా చూసుకోవల్సిన బాధ్యత ఆయా కమిటీల సభ్యులపై ఉందన్నారు. శాంతియుతంగా అందరు కలిసిమెలిసి నిమజ్జనోత్సవాలు జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చ సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్‌పాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హన్మంత్‌రావుపాటిల్, ఆయా గ్రామాల సర్పంచులు మహబూబ్‌పటేల్, మోహన్‌రెడ్డి, సిద్దేశ్వర్, పీఏసీఎస్ చైర్మన్లు బస్వరాజ్, సంగారెడ్డి, ఉత్సవ కమిటీల సభ్యులు, యువకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ క్రిష్ణకిశోర్, ఎస్‌ఐలు లవకుమార్, సుభాష్ పాల్గొన్నారు.

బంద్‌లో పాల్గొన్న బ్యాంక్ ఉద్యోగులు

కోహీర్: బ్యాంక్ ఉద్యోగుల సంఘాల ఐక్య వేదిక(యూఎఫ్‌బీయూ) ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రమైన కోహీర్, దిగ్వాల్ గ్రామాల్లో గల ఎస్‌బీఐ బ్యాంక్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, వేర్వేరు బ్యాంకులను విలీనం చేయడం, కార్పొరేట్ నిరర్ధక ఆస్తులను రద్దు చేయడం వంటి వాటిని వ్యతిరేకిస్తూ బ్యాంక్ ఉద్యోగులు ఒక రోజు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్దేశ్యపూర్వకంగా రుణాలు ఎగవేయడాన్ని నేరంగా ప్రకటించాలని, ఎన్‌పీఏల వసూళ్లపై పార్లమెంట్ కమిటీ ఇచ్చిన నివేదికలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

కళాశాలలో బ్లాక్ డే

జహీరాబాద్‌టౌన్: అఖిల భారత యూనివర్సిటీ, కళాశాల ఉపాధ్యాయ సమాఖ్య పిలుపుమేరకు 7వ వేతన సవరణ కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహాయ ఆచార్యులు, అధ్యాపకులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో బ్లాక్ డేను పాటించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రాజు, అధ్యాపకులు రాజిరెడ్డి, జలీల్, వీరబాబు, అశోక్, సుజాత, అరుణబాయి, సైదులు, అయేషాబేగం పాల్గొన్నారు.

శ్రావణ సప్తాహ సమాప్తి

న్యాల్‌కల్: హనుమాన్ మందిరంలో 7రోజులుగా నిర్వహించిన శ్రావణ సప్తాహ సమాప్తి కార్యక్రమం మంగళవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా గ్రామ పురవీధులగుండా బాజాభజంత్రీలు, మేళతాళాలతో ఘనంగా పల్లకిసేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?




ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?

ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పార్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

		15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
1) ఎ	8) ఎ	16) డి	24) బి	32) సి	40) సి
2) బి	9) డి	17) బి	25) ఎ	33) బి	41) సి
3) ఎ	10) సి	18) బి	26) బి	34) ఎ	42) బి
4) సి	11) ఎ	19) ఎ	27) సి	35) సి	43) ఎ
5) ఎ	12) సి	20) సి	28) సి	36) బి	44) బి
6) బి	13) డి	21) బి	29) ఎ	37) డి	45) సి
7) సి	14) సి	22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెక్ట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా

2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం

3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా

4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్

5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ

7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ

8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు

10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ

12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు

13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్

14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్

15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ

16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచా యతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43

17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)

18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం

19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ

20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ


కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ

22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్

23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ

24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ

25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ

26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు

27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ

29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

30. యువతీయువకులు, బాలబాలికలు దురల వాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ

31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ

32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ

33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కరరెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు

34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు

35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు

36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)

37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ

38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976

39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్

40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500

41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ

42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటివి అని అన్న రాజ్యాంగ వేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వీ బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు

43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)

45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు

46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50

47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ

48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

JOBS ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్వర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సూక్తి

మనకోసం చేసే పని
మనతోనే
అంతరించిపోతుంది.
పరుల కోసం చేసేది
శాశ్వతంగా నిలుస్తుంది.


జంబ్లింగ్ వర్డ్స్
